విషయ-సూచికలు- మంజువాణి. సంపుటము-9
సంచిక-1

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౯.	చెన్నపురి: వికారి సంవత్సర ఆషాఢమాసము.	సంచిక ౧.

పూర్వాచారము.

మనదేశమునందు సామాన్యజనులమనస్సులలో నెల్లను పూర్వాచారము మీఱరా దన్నయభిప్రాయము దృఢముగా నాటుకొని యున్నది. అట్టివారికిఁ బూర్వాచారమునం దున్నంతగౌరవము మఱిదేనియందును లేదు. అణుమాత్రమును మేరమీఱక పూర్వులు నడిచినట్లే మనము సమస్తవిషయములయందును నడవవలెనని బోధించుచు, తమ మేలుకొఱకయి యించుక క్రొత్తదారిని త్రొక్కినవారి సంతతిని పతితులనుగా భావించి పూర్వాచారపరాయణులు గర్హించుచుందురు. అట్టివారు పూర్వకాలము ధర్మము నాలుగుపాదములను నడచెడి సత్యయుగ మనియు, అప్పటివారు సమస్తానుభవములను గలిగినసర్వజ్ఞు లనియు, ఇది పాపభూయిష్ఠమై యధర్మబహుళ మయినకలియుగ మనియు, ఇప్పటివా రనుభవశూన్యు లయినయజ్ఞు లనియు, నమ్ముదురు. అయినను వారి నమ్మకము సత్యమునకు మిక్కిలి దూర మయినదని కొంచె మాలోచించినవా రెల్లను సులభముగాఁ దెలిసికొనవచ్చును. నిజము విచారింపఁగా నిప్పటికాలమే పూర్వకాలమునకంటె జ్ఞానాధిక్యమును గలిగి యుండవలసినదిగా నున్నది. పూర్వపుది ప్రపంచముయొక్క బాల్యదశ; ఇప్పుడు వచ్చుచున్నది ప్రపంచముయొక్క యౌవనదశ. బాలునికంటె యౌవనపురుషుఁడు జ్ఞానాధికుఁ డగుట స్వాభావికము; అట్లు కాకపోవుట యస్వాభావికము. ఆదికాలమునం దెల్లవారును స్వానుభవముచేతనే జ్ఞానసంపాదనము చేయవలసియున్నది; అటుతరువాత వచ్చినవారికి స్వానుభవముచేత వచ్చినదిమాత్రమే కాక తమపూర్వులు సంపాదించి యిచ్చిన జ్ఞానముకూడ హస్తగత మగును; వీరికిఁ బిమ్మట

వచ్చినవారికిఁ బయి యితరములవారును గష్టపడి కూడఁబెట్టిన జ్ఞానధన మనాయాస లభ్య మయి వ్యాప్తిలముతోడఁ జేరి యెంతో పెంపుచెందును. ఈప్రకారముగాఁ దరములు కడచినకొలఁదిని లోకమునం దంతకంతకు జ్ఞానాభివృద్ధి యగుచుండుట ప్రకృతిధర్మము. లోకములో నొక్కొక్క క్రొత్తవిషయము నొక్కొక్కమహానుభావుఁడే మొట్టమొదట కనిపెట్టుట సంభవించినను, ఒక్కసారి కనిపెట్టఁబడినతరువాత నది లోకముపాలయి యందఱికిని సామాన్యధన మగును; అందుచేతఁ బూర్వార్జిత మయినజ్ఞానసంపదవలని ప్రయోజనము ననుభవించుట కెల్లవారును యోగ్యు లగుదురు. ఇట్లు జ్ఞానసంపద మన కలవడుటకు హేతుభూతు లగుటచేతఁ బూర్వపువారియెడల మనము కృతజ్ఞత గలవార మయి వారియందుఁ బూజ్యతాబుద్ధి కలిగియుండవలెను. వారు చూపిన మంచిమార్గముల నెల్ల మన మనుసరింపవలసినను, వారికంటె మన మెన్నఁడును జ్ఞానాధికులము కాఁజాల మనియు సమస్తవిషయములలోను వారు చెప్పినట్లే నడువవలయు ననియుఁ జెప్పుటమాత్రము సరికాదు. కాలానుగుణముగాఁ గ్రొత్తమార్పులను జేసికొనక నూతనజ్ఞానసంపాదనమునకుఁ గృషిచేయక యుపేక్షించుచు వచ్చితిమేని, మన మస్వాభావికప్రవర్తనము కలవార మయి యభివృద్ధిలేనివార మయి వివేకులదృష్టియందుఁ బరిహాసపాత్రుల మగుదుము. లోకములో సమస్తవస్తువులును చిన్నవిగా పుట్టి పెద్దవగుచుండుట నైసర్గికము; బీజమునుండి చిన్నమొలక యంకురించి కాలక్రమమున మహావృక్ష మగును; గర్భమునుండి చిన్నశిశు వుద్భవించి దినములవయసును బెరిఁగి పెద్దవాఁడగును. ఇట్లే జ్ఞానవిషయమునను శిశువక్షరాభ్యాసముతో నారంభించి నిరంతర పరిశ్రమముచేఁ బెద్దవాఁ డయి విద్వాంసుఁ డగును; ఆరంభదశలో నిరక్షరకుక్షు లయి మృగప్రాయులుగా నున్నజాతులవారు సంతతకృషిచేత జ్ఞానాధికు లయి నాగరికాగ్రగణ్యు లగుదురు. చిన్నతనములో దృఢగాత్రుఁ డయి బలసంపన్నుఁ డయియుండినవాఁ డొకానొకఁడు పెద్దవాఁ డయినప్పుడు కృశాంగుఁ డయి దుర్బలుఁడు కావచ్చునుగాని యట్లగుట సాజముగాక రోగమూలక మయియుండును. అట్లే లోకములోఁ గొంతకాలము క్రిందట జ్ఞానాధికు లయి ప్రబలులుగా నుండిన జాతులవారిలో నొకానొకజాతివారు కాలమహిమచే జ్ఞానహీను లయి యవామకులును గావచ్చును. ఇట్లగుటయు వారిబుద్ధిజాడ్యజనితదుష్ఫలమే కాని మేలు కాదు. బుద్ధిజాడ్యమువలన నిట్టిదుర్గతి పుట్టకుండ నెల్ల జాతులవారును జాగరూకతతోఁ దమ్ము రక్షించుకొనుచుండవలయును.

అనేకశతసంవత్సరములనుండి యనేకదేశములవారిచేఁ గూడఁబెట్టఁబడిన జ్ఞానసంపద మన కిప్పు డప్రయాసలభ్య మగుచున్నది; దానివలని లాభమును బొంది పూర్వకాలమునకంటెఁ బెక్కువిషయములలో నభివృద్ధి చెందిన యిప్పటికాలమున కనుకూలములైనమార్పులను జేసికొనుచు సుఖాతిశయమును బొందుచుండవలెను. ప్రాఁతి దన్న హే

తువుచేత సర్వమును నుపాదేయము కాదు; క్రొత్త దన్న కారణముచేత సర్వమును హేయము కాదు. ఒక దానినవలంబింపవలసి వచ్చినప్పుడు నూతనమా పురాతనమా యన్న విచారము దూరము చేసి మంచిదా చెడ్డదా యీ కాలమునకుఁ దగినదా తగనిదా యన్న యాలోచనను మాత్రమే పూనవలయును. పూర్వాచారమునం దున్న దానికంటె సత్యమునం దెక్కువయాదరమును గౌరవమును మన ముండవలెను. సత్యమునకు దూరమయి యసుఖదాయకమైనపక్షమునఁ బూర్వపుదాని నైనను త్యజింపవలయును; సత్యమునకుఁ జేరువయి సుఖదాయకమైనపక్షమునఁ గ్రొత్తదాని నైనను భజింపవలయును. పూర్వకాలమునకు ధర్మము లయినవన్నియు నీకాలమునకు ధర్మములు కాఁజాలవు. ధర్మశాస్త్రములును తత్తత్కాలానుకూలముగా మాఱుచుండవలెను. ప్రస్తుతస్థితి ననుసరించి పూర్వాచారములలోఁ గొన్ని మార్పులను జేసికొనవలె నను వారిని దేశమునకును మతమునకును శత్రువులని పామరులు దూషింతురు. కాలానుగుణము లైనమార్పులు లేనిచో దేశాభివృద్ధికిని సౌఖ్యమునకును భంగము కలుగును గనుకఁ బూర్వాచారమే విషయమునను మార్చుకొనఁగూడ దనువారే నిజముగా దేశమునకు శత్రువులు.

వృథాసంఘసంస్కరణ పరాయణులు.

సీసపంచకము.

1. 'ఆరోగ్యమున కంచు' నన లైనబ్రాందీలు పూర్తిగా సేవించి పొరలువారు
'మంచిబలం బంచు' మత్స్యమాంసంబులు గడుప్రీతి భుజియింపఁ గడఁగువారు
'సంగీతమునకు' వేశ్యాంగనలను జేరి నట్టేటఁ గొంపలు గట్టువారు
'విద్యాధికుల మంచు' వెలకొలందిని కుల్కుముల్ గైకొని కుల్కువారు
పొంచి పొరుగిండ్ల స్త్రీల వంచించి మఱియు। మోస మని తలంప కొరుల ముంచి మంచి
చెడ్డ లెంచక ధనము నార్జించువారు। విబుధు నూత్నసదాచారనిపుణు లైరి!
కటకటా యెట్టు లున్నదో కాలమహిమ। భవ్యగుణులార సత్కళాధరులార.

2. ఐదేండ్లు నిండె మాయమ్మాయి కిఁకఁ బెండ్లి గావింపవలె నంచుఁ గలఁగువారు
పదియేండ్లు వచ్చె మాపట్టికిఁ గటకటా యేమిచేయుదు మంచు నేడ్చువారు
పెద్దది యయ్యె మాపెద్దపిల్ల యటంచుఁ గూపంబులను గూలఁ గోరువారు
ద్వాదశవర్షముల్ దాఁటె మాయబ్బాయి కయ్యయో పరిణయం బనెడువారు
భోగిదురాచారములఁ ద్రుంపఁదగుదు మంచు। సభలకెక్కి యుపన్యాసశతములొసఁగి
వానిఁ గ్రియలలోఁ బెట్టంగ వలసినపుడు। మూల దూరుచు నున్నారు ముదితలట్లు
కట కటా యెట్టు లున్నదో కాలమహిమ! భవ్యగుణులార సత్కళాధరులార.

3. విధవావివాహముల్ వెలయించి దేశంబు నుద్ధరింతు మటంచు నుడువుబుధులు
పసిబిడ్డలకుఁ బెండ్లిఁ బొసఁగింపఁ దగ దంచు రంకెలు వేయునిశ్శంకమతులు
పరహితార్థముఁ జేతు బద్ధాంజలుల మంచు బోరన గర్జించునూరిజనులు
దుర్వ్యయహానకదుష్టరాక్షసి ద్రుంప నిత్యంబు జృంభించునీతివిదులు
విధవసుతలకుఁ బెండ్లి గావింప కుండఁ। జిన్నబిడ్డలకును బెండ్లిఁ జేయు చుండ
విబుధులకుఁ గీడు సేయు భావించు చుండ। సంచులకొలందిధనము వెచ్చించు చుండ
సంఘసంస్కార మెబ్బంగి సంఘటిల్లు?। హిందువుల మెట్టులభివృద్ధిఁ బొందఁగలదు!
కటకటా యెట్టులున్నదో కాలమహిమ! భవ్యగుణులార సత్కళాభరణులార.

4. క్షత్రియు లొసఁగుపవిత్రజలంబులఁ ద్రావ సంకోచించుధరణిసురులు
వైశ్యోత్తము లొసంగువరభక్ష్యముల నంటఁ దల కంటగించెడుధరణిపతులు
సచ్ఛూద్రు లొసఁగులసత్తరాహారముల్ వల దంచుఁ బలుకెడువైశ్యవరులు
శూద్రేతరు లొసంగునురుచిరభోజ్యముల్ భక్షింప వెనుదీయుపాదభవులు
సంఘములయందుఁ బెక్కులౌజాతులందు। నీతులందును మతములరీతులందుఁ
బొడకొనినయభిప్రాయభేదములను। బోరఁదోలంగ సంఘసంస్కారు లైరి
కటకటా యెట్టులున్నదో కాలమహిమ! భవ్యగుణులార సత్కళాభరణులార.

5. అదనైనతఱిఁ జీట్లయాట లాడి ధనంబు నోడిపోయి ఋణంబు వేఁడువారు
సమయంబు గనుచు జొక్కచక్కనివేశ్యను బిల్పించి గానంబు వినెడువారు
తరుణం బయిన మేకతిలకాయలను దెచ్చి మేజా చేసి యవన్ని మెక్కువారు
తీరిక యగు నేని చేరి వేటకుఁ బోయి పిట్టల లొట్టెలఁ గొట్టువారు
జూద మాడుట తప్పనుచుండువారు। భోగినులఁ జూడ వలదంచుఁ బోరువారు
తప్పు హింసించుటని నీతిఁ జెప్పువారు। వేట దగ దంచు రహి విన్నవించువారు
కటకటా యెట్టులున్నదో కాలమహిమ! భవ్యగుణులార సత్కళాభరణులార.

చదువరులారా! ఈపద్యములం జదివి సంఘసంస్కరణముం జేయుచున్న వారినందఱి నొక్కపెట్టున దూషించితి నని తలంపకుఁడు. సంఘసంస్కరణముం జేయఁ గలంపుగల వారిలోఁ జాలమంది, వాక్యశూరులై, పయిపద్యములలో వ్రాయఁబడినవిషయములకు లక్ష్యభూతు లగుచు, నాకన్నులకుఁ గన్పించుచుండుటచే నీపద్యములఁ వెలిఁబుచ్చ సాహసించితిని. త్రికరణశుద్ధిగా సంఘసంస్కరణములం జేయ బద్ధకంకణుల రగునో మహాజనులారా! పయిపద్యములు మి మ్ముద్దేశించి యొంతమాత్రమును వ్రాయఁబడలేదని యిందు మూలమున నివేదించుచున్నాను.

రాజమహేంద్రవరము.
17-8-1899.

ఇట్లు విన్నవించు విధేయుఁడు,
విద్యాభిమానిసభ్యుఁడు.

భౌతికభూగోళ శాస్త్ర సంగ్రహము.

మొదటి ప్రకరణము.

ఉపోద్ఘాతము.

పాఠశాలలయందుఁ జదివెడు ప్రతిబాలుఁడును ప్రతిబాలికయుఁ గొంచె మైనను భూగోళవిషయమై చదువుచునే యుందురుగదా. అట్టివారు చదివెడిది సాధారణముగా మొట్టమొదటఁ దా మున్నమండలములనుగూర్చియు రాజధానినిగూర్చియు, తరువాతఁ దమదేశములో గల యితర రాజధానులనుగూర్చియు, పిమ్మటఁ దమదేశ మున్నఖండమునుగూర్చియు నందలి యితరదేశములనుగూర్చియు, అనంతరమున నితరఖండములను గూర్చియు, అయియుండును. గోదావరిమండలములోని పాఠశాలలయందలి విద్యార్థులు ప్రారంభమున గోదావరిమండలమును గూర్చియు, తరువాత గోదావరిమండల మెందుండెనో యా చెన్నపురి రాజధానిని గూర్చియు, పిమ్మట హిందూదేశమునందుఁ గల బొంబయి కలకత్తా మొదలయిన యితరరాజధానీ ప్రదేశములనుగూర్చియు, అనంతరమున మనహిందూదేశమువంటి పెక్కుదేశములను గల యాసియాఖండమును గూర్చియు, కడపట యూరపు మొదలయినఖండాంతరములను గూర్చియు, చదువుదురు. వీరు చదివెడి దంతయు సామాన్యముగా మనుష్యులచేఁ జేయఁబడిన జలస్థలవిభాగములను గూర్చియు, ఆయాదేశముల దొరతనములను గూర్చియు, ఆయాదొరతనములవారి ప్రధానపట్టణములు లోనుగాఁ గల పురగ్రామాదులను గూర్చియు, అందు వసించుజనుల వ్యాపారాదులను గూర్చియు, వారు పండించు పంటలు చేయుశిల్పములు మొదలైన వానిని గూర్చియు, పంటలకును వాణిజ్యమునకును ముఖ్యాధారము లయిన కాలువలు బాటలు మొదలైనవానిని గూర్చియు, దేశసంరక్షణమున కయి యుంచఁబడిన సేనలు మొదలైనవానిని గూర్చియు, అయియుండును. ఇంచుమించుగా నీవిషయము లన్నియు రాజ్యాంగముతో సంబంధించినవని చెప్పవచ్చును. ఇవిగాక భూగోళమునందు మన మనుదినమును జూచుచుండెడు స్వాభావికవిషయము లనేకములు మనము తెలిసికోవలసినవి యున్నవి. తెలిసికోవలసినవిషయము లెట్టివో తేటపడుటకయి యనుదినము ను'

మనకన్నులయెదుటఁ గనఁబడుచుండెడు ప్రకృతివైచిత్ర్యములను గొన్నిటిని ముందుగా నిచ్చట నుపోద్ఘాతరూపమునఁ బ్రదర్శించుచున్నాము.

దీనిం జదువువారు గోదావరీతీరప్రదేశములయందు వసించు విద్యార్థు లనుకొందము. రాజమహేంద్రవరమునందలి శాస్త్రపాఠశాలలోఁ జదువుకొనుచుండెడు విద్యార్థులు వేసవికాలపు సెలవులకుఁ దరువాత నొకసాయంకాలమునందు పాఠశాల విడిచిన పిమ్మట గుంపులుగూడి తమగృహముల కరుగుట కయి బైలుదేఱి మిత్రులతో సంభాషించుచు చల్లపాటువేళ పాతగట్టుమీఁదినుండి నడచుచుండునప్పుడు గోదావరీనదివంక దృష్టి సారించినపక్షమున, అడుగున నెంతోదూరమున నీటిప్రవాహమును, ప్రవాహమధ్యమున నక్కడక్కడ లంకలును, ప్రవాహమునకును గట్టునకును నడుమను విశాలమయిన యిసుకతిప్పయును, నేత్రగోచరము లగునుగదా. ఆదారినే మఱునాఁడు పగలు పదిగంటలకు మరల శాస్త్రపాఠశాలకుఁ బోవునప్పుడు నదివంకఁ జూచినపక్షమునఁ గొన్నిసమయములయందెంతో వ్యత్యాసము కనఁబడును; నిన్నటిదినము బట్టబయలుగా నున్న యిసుకతిప్ప కొంచెము వెల్లివొడిచి కొంత మునుఁగుచున్నట్టు కానవచ్చును; నిన్నటిదినము నీలవర్ణముగా నున్న తేటనీరు కలఁగఁబాఱి యెఱ్ఱబడి కల్మషజల మయినట్టు కానవచ్చును; నిన్నటిదిన మెంతో లోఁతున నున్న ప్రవాహము కొంత పయికి లేచినట్టు కానఁబడును. ఆసాయంకాల మయిదుగంటలకు మరల నింటికిఁ బోవుచు నదివంకఁ జూచినపక్షమున వేఱొకవిధముగాఁ గానఁబడవచ్చును. ప్రాతఃకాలమునఁ గొంతవఱకు మునిఁగియున్న యిసుకతిన్నె యిప్పుడు పూర్ణముగా జలమయ మయి యదృశ్య మగును; ప్రొద్దుటికంటెను జలము పైకి లేచి గట్టును పరిపాలించి నురుగుతోను పర్ణములు మొదలైనవానితోను నిండి మహావేగముతోఁ బ్రవహించుచుండును; గతదినమున నదీగర్భమునం దక్కడక్కడఁ గానఁబడుచుండిన లంకలలోఁ జిన్నవి యదృశ్యము లయి పెద్దవి చిన్నవిగాఁ గానఁబడుచుండును. నాఁటి కింటికిఁ బోయి వఱద నావకాశముగా చూడవలెనన్న యభిలాషముతో మఱునాఁటి ప్రాతఃకాలమున మఱింత వేగముగా భోజనము చేసి పుస్తకములను జేతఁబట్టుకొని మిత్రులను గొందఱిని వెంటఁ బెట్టుకొని బైలుదేఱి మెల్లఁగా పాతగట్టుమీఁద శాస్త్రపాఠశాలవంక నడవ నారంభించినపక్షమున, నది మఱింత వినోదకరముగాఁ గనఁబడవచ్చును. అప్పుడు నది పూర్ణముగాఁ బైకి లేచి రెండువైపులను గట్టు పైభాగము నంటి నిన్న సగము సగమగపడుచున్న లంక లన్నియు నిండుగా మునిఁగిపోయి మూడుపాయలుగాఁ బాఱుచుండిన నది యంతయు నేకమయి మహార్ణవమువలెఁ బ్రవహించుచుండును; ఇప్పు డాకులు కొమ్మలు మొదలయినవిమాత్రమే కాక వేళ్ళతోఁ బెల్లగిలిన మహావృక్షములు

పరీతము ప్రవాహవేగమునఁ బడి దక్షిణాభిముఖముగాఁ గొట్టుకొనిపోవుచుండును; ఆ పేసులు తెప్పకొయ్యలమీఁద నెక్కి యీఁదుకొనిపోయి ప్రవాహములోఁ బడి పోవుచున్న కఱ్ఱలను బట్టుచుందురు; కొందఱు చిన్నపడవలలో నేటిమీఁదఁ బోయి కొట్టుకొనిపోవుచున్న కట్టెలతో పడవలు నింపుకొని ప్రవాహవేగము చేత బైలు దేఱినస్థలమునకు మరల రాఁజాలక యేటిదిగువ నెంతో దూరమున దరి చేరుచుందురు; ఒడ్డునఁ జేరి బాలకులు తెట్టెనీవలావలలకుఁ ద్రోయుచు మారేడుబుఱ్ఱలకొఱకును నెమిలియీఁకల కొఱకును వెదకుచుందురు; ఒకానొకప్పుడు ప్రవాహము పల్లెలను ముంచివేసినట్లు సూచించుచుఁ జేలలను బీటలను దరికిఁ జేర్పఁగా మూఁగినమూఁకలు వానిం గైకొనుటకై యొండొరులను మించి త్రోపులాడుచుందురు; ప్రవాహమున నెదురీఁదలేక యొకపాము యుడవిపందియో కొట్టుకొనివచ్చి తీరము చేరినచో భయపడి గుంపులు కూడి యుండిన బాలకులు నానాముఖములఁ బరుగులిడి చెల్లాచెదరగుచుందురు. పాఠశాల విడిచిన తరువాత సాయంకాల మింటి కామార్గమునఁ బోవునప్పుడు చూచినచో, నది ప్రాతఃకాలమునఁ దాను జూచినట్లు లేక నీరు క్రిందికి దిగుచున్నట్లు కనఁబడవచ్చును. నీటి వడిచేత గట్టు నుండి విఱిగిపడిన మంటిగడ్డలు మొదలయినవన్నియు నందందు స్పష్టముగాఁ గంటికి గోచరము లగుచుండును. నాఁ డింటికిఁబోయి యారాత్రి సుఖనిద్రచేసి తెల్లవాఱి లేచి మరలఁ జూడవచ్చినచో, నిన్నటిదినము రెండుగట్లను దాఁకి నిండుగాఁ బ్రవహించుచుండిన యేఱిప్పు డెంతో క్రిందికి దిగి నడుమున గట్టునకు దూరముగాఁ బాఱుచుండును; నిన్నటిదిన మదృశ్యము లయియుండిన లంకలలోఁ గొన్ని మరలఁ దలచూపుచుండును; నీరు తీసిపోయిన నేల యంతయు నంతకుఁ బూర్వమున లేని క్రొత్తయుడుసుతో నిండియుండును; గట్టునకు సమీపమున నున్న గోతులు కొన్ని పూర్ణముగాను గొన్ని కొంతవఱకును బురదతోఁ బూడియుండును.

ఈయద్భుతము లయినమార్పుల నన్నిటిని జూచినవారమనస్సులలో వివిధము లయిన తలంపులు పుట్టకమానవు. ఇసుకతిప్పలను లంకలను ముంచివేసిన యానీ రంతయు నెక్కడనుండి వచ్చినది, మరల నానీరంతయు నెక్కడికిఁ బోయినది, మూఁడుదినముల క్రిందట నీలమువలె నిర్మలముగా నుండినవీ కల్లల వర్ణము మాఱినది, నీటిరంగిట్లు మాఱుటకుఁ గారణ మేమి, అను నిట్టిశంక లనేకములు కొంచెమాలోచించువారిమనస్సులలో నెల్లను బొడమును. మనము తఱుచుగాఁ జూచుచుండెడి మఱియొక కార్యము వలన నీశంకలలోఁ గొన్నిటికి సమాధానము తోఁచవచ్చును.

మఱునాఁడు విద్యార్థులు ప్రాతఃకాలభోజనము చేసి పాఠశాలకుఁ బోవ గృహము వెలువడునప్పటికి సూర్యుఁ డాకాశమునఁ జక్కఁగాఁ బ్రకాశించుచుండ

వచ్చును; సగముదూరము నడచునప్పటికి మింట నక్కడక్కడ చేటలంతలేని చిన్న మబ్బు లేర్పడి, యవి యన్నియు నేకమయి కాఱు క్రమ్ముకొని పాతకాల చేరులోపలనే పెద్దవాన కురిసి కట్టుకొన్నబట్టలన్నియు తడిసిపోవచ్చును; వీధులవెంబడిని నీరుప్రవాహములు కట్టవచ్చును. దీనియనుభవమువలన నదీప్రవాహమునుగూర్చి మనకుఁ గొంత తెలియవచ్చును. భూమిమీఁదికి నీరు వర్షమువలన వచ్చుననియు, సందుగొందులనుండి వచ్చిన నీటికాలువ లన్నియు నొక్కటిగాఁ జేరి వీధిలోఁ బెద్దప్రవాహముగాఁ బాఱి నట్లే వర్షజలమువలనఁ గలిగినప్రవాహము లనేకములు కూడి నదిగా నేర్పడి వెల్లువ కట్టి యుండుననియు, ఊహచేసి తెలిసికోవచ్చును. వాననీరు తేట యైనదనియు, దానికి వచ్చిన రొజ్జురంగు భూమివలనఁ గలిగినదనియు, మనమీఁదను మనబట్టలమీఁదను బడిన వాననీటివలనను వీధులలోఁ గాలువలు గట్టి పాఱుచుండిన నీటివర్ణమువలనను దెలియవచ్చును. మనమీఁదఁ బడినవాననీరు తేటగా నుండుటయు వాననీటివలన మనబట్టలు మురికి కాకుండుటయు మన కనుభవసిద్ధము లగుటచేత వర్షజలము స్వచ్ఛమయినదనుట స్పష్టము. వీధికాలువలోని నీరు రొజ్జుపడుటయు వాన వెలిసినతరువాత చూచినప్పుడావలకు బాటపై నున్న సన్నని మన్నంతయు నీటితోఁ గొట్టుకొని పోయి యదృశ్యమగుటయు, మన కానదిలోనినీరు కలుష మగుటకుఁ గారణము నదీప్రవాహము పోవునను భూమిలోనుండి కొట్టుకొని వచ్చి నీటిలోఁ జేరిన మెత్తని మన్నే యని తెలుపుడు చేయును. మనము నదిలోని బిందెడు కలుషజలమును దెచ్చి యొకచిన మట్టె యుంచినపక్షమున, నీరు మరల తేటగ నేర్పడును; పైనున్న యా తేటనీటిని వేఱొకబిందెలో మెల్లగా వంచివేసితిమేని, నీటియడుగున మృదువైనబురద నిలిచి యుండును. నీరు శీఘ్రముగా తేటపడవలసినపక్షమున, మన మాకలుషజలములో నిండుపగింజలగంధము కొంచె మయినవానిని గలిపి శుద్ధపఱుతుముగదా! బిందెలోని నీటివలెనే కదలకుండినపక్షమున నదీజలముసహిత మొక్కదినములోనే తేరియుండును గాని సదా పాఱుచుండుటచే కలఁగిననీరు మరల తేరుటకు నెలలు పట్టును. ఇట్లు నదులలో భూమినుండి కొట్టుకొని వచ్చిన బురదలో నల్పభాగము వెల్లిపాడిచిన నేలలలో నిలిచినను విశేషభాగ మేటేట సముద్రగామి యగుచుండుటను, ఇట్లొక్క గోదావరీనదినుండిమాత్రమే కాక నూఱులకొలఁది యితరనదులనుండియుఁ బ్రతిసంవత్సరమును భూమిలోని మన్నపరిమితముగా సముద్రములోఁ జేరుచుండుటను, తలఁచుకొన్నప్పుడు క్రమక్రమముగా భూమియంతయు సముద్రముపాలయి నశింపదా యన్న శంక తోఁచవచ్చునుగాని యీయంశమును ముందుకు విడిచిపెట్టి యిందుతో సంబంధించిన ముఖ్యాంశములకు వత్తము.

41. దర్శపూర్ణమాసప్రయోగము.
42. దర్శపూర్ణమాసభాష్యము.
43. దేవతాధ్యాయభాష్యము.
44. దేవీభాగవతస్తుతి.
45. ధాతువృత్తి. పా.టీక. ఉ.
46. పంచశరవ్యాఖ్య.
47. పంచదశీ—భారతీతీర్థవిద్యారణ్యకృతము.
48. పంచీకరణము.
49. పరాశరస్మృతివ్యాఖ్య- మా.
50. పాణినీయశిక్షాభాష్యము.
51. పురాణసారము. మా.
52. పురుషార్థసుధానిధి.
53. బ్రహ్మవిదాశీర్వాదపద్ధతి.
54. బృహదారణ్యకభాష్యము. ఉ.
55. బోధాయనశ్రౌతసూత్రవ్యాఖ్య.
56 భగవద్గీతాభాష్యము.
57. భాట్టసారము.
58. మండలబ్రాహ్మణభాష్యము ఉ.
59. మంత్రప్రశ్నభాష్యము.
60. మనుస్మృతివ్యాఖ్య. మా.
61. మాధవీయభాష్యము (వేదాంతము.)
62. మాధవీయము (జ్యోతిషము) మా.
63. ముహూర్తమాధవీయము. మా.
64. యజ్ఞతంత్రసుధానిధి.
65. యోగవాసిష్ఠసారసంగ్రహము. మా.
66. రామతత్త్వప్రకాశ.
67. లఘుజాతక టీక.
68. వ్యవహారమాధవీయము. మా.
69. వంశబ్రాహ్మణభాష్యము. ఉ.
70. వార్తికసారము.

71. వ్యాసదర్శనప్రకాశ.
72. విద్యారత్నసూత్రభాష్యము. మా. (మంత్రశాస్త్రము.)
73. వివరణప్రమేయసంగ్రహము. మా.
74. లలితాసహస్రనామభాష్యము. మా.
75. వైద్యనిదానసంహిత. మా.
76. శతపథబ్రాహ్మణభాష్యము. ఉ.
77. శంకరదిగ్విజయము. మా.
78. శివగీతాభాష్యము.
79. శ్రీధూరాత్రిపురుషాద్య శేషసూక్తభాష్యములు- ఉ.
80. శుక్లయజుర్వేదసంహితాభాష్యము. ఉ.
81. శ్రీవిద్యాతీర్థదీపికా (మంత్రశాస్త్రము)-మా.
82. షడ్వింశబ్రాహ్మణభాష్యము ఉ.
83. సంధ్యావందనభాష్యము.
84. సర్వదర్శనసంగ్రహము. మా.
85. సహస్రనామకారికా.
86. సామవేదసంహితాభాష్యము. ఉ.
87. సామవిధానబ్రాహ్మణభాష్యము. ఉ.
88. సింహాసువాకభాష్యము. ఉ.
89. సిద్ధాంతబిందువు.
90. సూతసంహితాతాత్పర్యదీపికా. మా.
91. సూర్యసిద్ధాంతటీక.
92. స్మృతిసంగ్రహము.
93. సర్వవిగ్రహశిక్షాభాష్యము.
94. సౌందర్యలహరీటీక. మా.
95. శ్రీశంకరకృత హరిస్తుతిటీక.

63. వేదభాష్యాది శ్రౌతస్మార్త గ్రంథంబులు మాధవకృతంబనియు, వేదాంత ప్రకరణంబులు విద్యారణ్యకృతమనియు, తదంతగద్యలవలన నగపడును. ఇందువల్లఁ జరమాశ్రమమునందు వేదాంతగ్రంథములను రచించినట్లును, పూర్వాశ్రమమునం దితర గ్రంథములఁ గావించినట్లును, స్థూలదృష్టులకుఁ దోఁచినను, అది ప్రమాణసాధ్యము గాదు. మణిమంజరీ భేదినీకారులు తురీయాశ్రమ స్వీకారానంతరము వేదభాష్యమును,

శతోపనిషద్భాష్యాదులను, మాధవులు రచియించిరనియుఁ దత్పూర్వము ధర్మశాస్త్రాది గ్రంథములను గావించిరనియు, నుడివిరి. "తత (సన్న్యాసానంతరము) శ్శంకరాఖిల వేదభాష్య మద్వైత సిద్ధాంతమనీషి. భూమాష్యం । తథావిశేషే శ్రుతిమస్తకానాం శత స్యభాష్యం సముతీశవర్యః॥ పూర్వంవితేనే నను ధర్మశాస్త్రం వృత్తిద్వయం చాఖిలసూత్రకాణాం। తథాఽపరోక్షంగత రత్నమాలా మవ్యాన పేశాంచ్ఛ్రుతశశ్చకార॥" దీనివలనను, పంచదశీ విమర్శలో వ్రాయఁబడు హేతువులవలనను, వేదాంత ప్రకరణములు విద్యారణ్యకృతములని యుండినమాత్రముననే అవి మాధవకృతము లనుగ్రంథముల యనంతరము వ్రాయఁబడెనని యూహింపవీలులేదు.

1. పురాణసారము.

64. సర్వవర్ణాశ్రములందు మాధవులకు ననుగ్రహ ముండుటంబట్టి ముందు పురాణసారమును పరాశరస్మృతివ్యాఖ్యను వారు గావించితిమని "శ్రుతిస్మృతి సదాచార పాలకో మాధవో బుధః। స్మార్తం వ్యాఖ్యాయ సర్వార్థం." అని జైమినీయ న్యాయమాలలో నుడివిరి. విపులములగు నష్టాదశ పురాణములను, వానియుపపురాణములనుఁ జదువ శక్తిలేని సర్వవర్ణములవారియందుఁ గృపఁగలిగి ముందు పురాణసారము వ్రాసి సనాతన ధర్మమును స్థాపించిరి. దీని యుదాహరణము పరాశరస్మృతి ప్రథమాధ్యాయము 17 శ్లోకమందున్నది, గాన దాని కిది ప్రాచీనమని తెలియనగు. దీనిప్రతి చిక్కలేదు.

2. పరాశరమాధవీయము.

65. పురాణశోధానంతరము వానికంటె విశేషప్రమాణముగ స్వీకరింపఁబడు స్మృతులను మాధవులు శోధఁ జేసిరి. "శ్రుతిశ్చభిన్నా। స్మృతయశ్చభిన్నా। మహామునీనాం మతయశ్చభిన్నాః." అను మహాభారతోక్తి ననుసరించి కలిభూయిష్ఠ మయిన యాభరతఖండమున స్మృతులలోఁ బ్రబలదుర్బలముల నెఱింగి యాచారవివేకము ను గుర్తెఱుఁగుట ప్రాకృతులకుఁ గష్టమని యెంచియుఁ బరాశరస్మృతి కలియందు ప్రాయశ్చిత్తములలో నితరస్మృతులకంటెఁ బ్రమాణతరమని యెన్నియు, దానికి విపుల మైన వ్యాఖ్యను వ్రాసి, దానిలో మన కుపాదేయము లగునితరస్మృతులను, అవిగీతశిష్టాచారములను, దానికి నుపోద్బలకము లగుశ్రుతులను పూర్వోత్తర మీమాంసాన్యాయములను, బూస గ్రుచ్చిన ట్లుదాహరించి, స్మార్తధర్మము నుద్ధరించిరి. ఇది స్మృతివ్యాఖ్యానములలో నిప్పటికి విజ్ఞానేశ్వరీయ కుల్లూకభట్టీయములవలె మేరుపూసగ నున్నది. కొన్నిస్థలములలో నుపనిషన్మతము, భాట్టప్రాభాకరాదిదర్శనములు దేవతావిగ్రహసత్త్వాసత్త్వవిచారము, ప్రౌఢముగఁ జేయఁబడియె. అట్టిస్థలములు మీమాంసాదివాసన

లేనిచో ఖేద్యములుగావు. సామాన్యముగ శబ్దకాఠిన్యములేదుగాని యర్థగౌరవము అక్కడక్కడఁగలదు. ఈగ్రంథములో 12 అధ్యాయములు. ప్రథమములోఁ జాతుర్వర్ణ్య ధర్మములు; ద్వితీయములోఁ గృహస్థాది జీవనవృత్తులు, ఆశ్రమధర్మములు; తృతీయములో శౌచశ్రాద్ధప్రక్రియలు; నితరాధ్యాయములలోఁ బ్రాయశ్చిత్తములు విశేషముగఁ బ్రపంచింపఁబడెను. పరాశరస్మృతికి వ్యాఖ్య లేమింజేసి తాము దానిని వ్రాసితిమని యిటు లాదియందు నుడివిరి. "సమాధవస్సకల పురాణసంహితా ప్రవర్తకస్మృతి సుషమాపరాశరః। పరాశరస్మృతి జగతీహితాప్తయే పరాశరస్మృతి వివృతౌ ప్రవర్తతే॥ పరాశరస్మృతిః పూర్వైః నవ్యాఖ్యాతానిబంధృభిః। మయాతో మాధవార్యేణ తద్వ్యాఖ్యేయం ప్రవర్త్యతే.॥" మఱియు నంతమందుఁగూడ నన్ని యధ్యాయ విషయముల నిటులు సంగ్రహించిరి. "త్ర్యధ్యాయాచారకాండా నభిహితసమయాచార భేదాన్ ద్వితీయే కాండేధ్యాయాష్టకేపిక్వచి దనభిహితా న్నిష్కృతీనాం ప్రభేదాన్। అధ్యాయేద్వాదశేస్మి న్నకథయ దనఘు కృత్తిమానుర్ధ్వనీంద్రస్తం శిష్టానుగ్రహార్థం సువివృతిమకరో న్మాధవాచార్యవర్యః॥" దీనిని బుక్కరాజునకు నమాత్యపదవియం దున్నపుడు మాధవార్యులు వ్రాసిన ట్లంతిగద్య యిట్లు విశదీకరించుచున్నది. "ఇతిశ్రీమద్రాజాధిరాజ రాజమహారాజ రాజపరమేశ్వర వైదికమార్గప్రవర్తక శ్రీవీర బుక్కభూపాల సామ్రాజ్యధురంధురస్య మాధవామాత్యస్యకృతౌ పరాశరస్మృతివ్యాఖ్యాయాం ద్వాదశోధ్యాయః."

౬౬. నవనాగరికుల కనుకూలంబుగను, సంఘసంస్కారుల కుపోద్బలకంబుగను, నిందుఁ గొన్నివిషయంబు లున్నవి. అవియేమన శ్రుతిస్మృతి నిషిద్ధమయినను, "ధర్మజ్ఞసమయః ప్రమాణం" అను నాపస్తంబోక్తి ననుసరించి సామయికాచారంబు గ్రాహ్యము. దీనికి బోధాయన దేవలాదులగు ఋషుల వాక్యములు ప్రమాణంబులు. దక్షిణదేశంబులో ననుపనీతులగు శిశువులతోఁగాని లేక భార్యతోఁగాని పాత్రలోఁగలిసి భుజించుట, చద్దియన్నముఁ దినుట లేక తరవాణిఁ బుచ్చికొనుట, మేనత్తకము చేసికొనుట లేక మేనత్త కూఁతును బెండ్లియాడుట, అను ఆచారములు చాలకాలమునుండి యున్నవి. ఉత్తరదేశములో, బొచ్చు అమ్ముకొని జీవించుట, ధంగుద్రాగుట, కంచరగాడిదలతో వ్యవహారము, ఆయుధములవలని జీవనము, సముద్రయానము, చాలకాలమునుండి యున్నవి. మఱియు నివి శిష్టులగు బ్రాహ్మణాదులచే నంగీకరింపఁబడినవి. కాన నీయాచారము శాస్త్రిమును నిరాకరింప సమర్థమగునని ఆచారకాండమందలి ద్వితీయాధ్యాయములో 109, వ పుటలో పోపస్కారముగ మాధవు లుపన్యసించిరి. ఇది యిప్పటికి శిష్టులచే నాచరింపఁబడుచున్నది గాన సముద్రయానాదులు హిందువు

లందఱకు గర్హ్యములను ప్రాకృతోక్తి మాధవులకు సాహసముగఁ గనిపించు. మఱియు స్త్రీపునర్వివాహము ప్రాయశ్చిత్తకాండలో పరిశేదవాద్యక్రమ వివాహ ప్రకరణపతిత మగుటంజేసి, యుపక్రమాది లింగములచే వక్రమవివాహమని యంత్య శ్లోకవ్యాఖ్యలో మాధవులు నుడివిరి. ప్రకృత మనుసరింపఁబడును.

3. వ్యవహార మాధవీయము.

67. పరాశరులు స్మృతిలో నాచార ప్రాయశ్చిత్తములనుమాత్రముఁ దెలిసి వ్యవహారమును "క్షత్రియస్తు ప్రజాశ్చైవ క్షితిం ధర్మేణ పాలయేత్" అను వాక్యముచే మాత్రము సూచించిరి. దానికి విపృతిరూపముగ వ్యవహారకాండను మాధవులు బహు స్మృతులను శోధించి వాక్యరూపముగ సులభశైలిని వ్రాసిరి. ఇందు మితాక్షరిలోను గాఁగల గ్రంథములవలె వ్యవహారాంశములన్నియు వ్రాయఁబడెను. దీనిలోని మూడవ భాగమగు దాయవిభాగమును బర్నెల్ గారు ఇంగ్లీషునఁ దర్జుమాచేసిరి. ఈగ్రంథము నాలుగువేల అనుష్టుప్ శ్లోకములంత విస్తీర్ణముగలది. ఇందు సభానిరూపణము, సాక్షి ప్రకరణము, లిఖితనిరూపణము, ఋణదాన ప్రకరణము, దండపారుష్యప్రకరణము, స్త్రీయప్రకరణము, దాయవిభాగము, స్త్రీధనవిభాగక్రమము లోనుగాఁగల 18 సివిల్ క్రిమినల్ విషయములు గలవు. దాయవిభాగమునకుఁ దప్ప నితరభాగమున కిప్పటి న్యాయసభలలోఁ బ్రచారము లేదు. విజయనగర సంస్థాపకుల కిది సాక్షి సివిల్ క్రిమినల్ కోడ్ అయియుండనోపు. ఇదికూడ బుక్కరాజకాలమందే చేయఁబడెను.

4. కాలనిర్ణయమను మాధవీయము.

68. అనంతరము పరాశరోదిత ధర్మానుష్ఠాన కాలనిర్ణయమునకుఁ గాలనిర్ణయము అను నిబంధనగ్రంథము మాధవులచే వ్రాయఁబడెనని, "వ్యాఖ్యాయ మాధవాచార్యో ధర్మాన్ పారాశరానథ। తదనుష్ఠానకాలస్య నిర్ణయం వక్తు ముద్యతః॥" అను మాధవీయ కాలనిర్ణయ తృతీయశ్లోకము చెప్పుచున్నది. ఈగ్రంథము పంచాధ్యాయములు గలది. మొదటి దానిలోఁ గాలనిర్ణయము; రెండవదానిలో సౌరచాంద్ర సావనబార్హస్పత్యమాసాది గణితవిచారము, ఋతుమాస నిర్ణయము; మూడవదానిలోఁ బక్షతిథి తద్భాగనిర్ణయము, శ్రాద్ధకాలము; నాల్గవదానిలో నేకాదశి మొదలగు వ్రతముల కాలనియమము, నిర్ణయము; అయిదవదానిలో పంచాంగములు, సంక్రాంత్యాదులు, ఏకోద్దిష్ట ప్రత్యాబ్దిక కాల నిర్ణయములు, వ్రాయఁబడెను. దీనిలో జ్యోతిష గణిత భాగవిషయములుగూడ నున్నవి. దీనిశైలి యతిమృదువు. ఇది ప్రామాణికముగ నిర్ణయసింధువు, ధర్మసింధువు, లోనగు నిబంధనగ్రంథములలో నంగీకరింపఁబడియె.

ప్రకృత శిష్యులకుఁగూడ నిది కడు నుపాదేయము. పరాశర వ్యాఖ్యావ్యవహార మాధవీయకాలనిర్ణయములలో గురుస్తుతి విద్యాతీర్థ భారతీతీర్థులకుఁ జేయఁబడెను.

5. వైద్యనిదానము అనుమాధవీయము.

69. ఈవైద్యగ్రంథము మాధవకృతము. దీనిని మాధవనిదానమనియు వాడుదురు. ఇది బసవరాజీయాది వైద్యగ్రంథములలో నచ్చట నుదాహరింపఁబడియె. దీనిలోని కొన్నిభాగములు కొందఱువైద్యులయొద్ద నున్నవని వింటిని. సాకల్యముగ నిది రాజపుత్రసంస్థానమందలియుదయపూరులోనున్న సరస్వతీభండారములో నున్నదని పీటర్సన్ గారు వ్రాసిరి.

6. పంచదశి.

70. పంచదశీప్రకరణములను వేదాంతగ్రంథము విద్యారణ్యులు, భారతీతీర్థులు కలిసి రచియించిరి. ఇదియద్వైతమును శ్రుతులతోను, యుక్తులతోను, విద్వదనుభవములతోను, స్థాపించుచున్నది. ఇది శ్రీశంకరాచార్యసిద్ధాంతము నవలంబించి దానిని విపులముగ విశేషశ్రుత్యాదులతో నుపన్యాసరూపముగ 1574అనుష్టుప్ శ్లోకములు గలిగిన స్వతంత్రగ్రంథము. ఇందు 5 వివేకములు, 5 దీపములు, 5 ఆనందములు, ఉన్నవి. ఇందు ప్రత్యక్తత్వ, పంచభూత, పంచకోశ, ద్వైత, మహావాక్య వివేకములను వివేకపంచకము, చిత్ర, తృప్తి, కూటస్థ, ధ్యాన, నాటక, దీపములను, దీపపంచకము, యోగ, ఆత్మ, ద్వైత, విద్యా, విషయానందములను బ్రహ్మానందపంచకమును గలవు. వీనిలో చిత్రతృప్తిదీపములతిరమణీయములుగ నున్నవి. వాని నెన్నిపర్యాయములు చదివి మననముఁ జేసినను దనివితీరదు. అవి రెండుఁగలిసి 588 శ్లోకములు గలిగి ముద్దులు మూటగట్టుచున్నవి. అవి యుపన్యాసరూపము లయినవేదాంతసారములు. తక్కినభాగములను శ్రుతియుక్త్యనుభవములతోఁ గలిసి యిక్షువువలె ప్రతిపర్వరసోదయముగ నున్నవి. కూటస్థదీపములోని మొదటిశ్లోకములు గురుతరయుక్తితోఁ గలిసి యనుభవైకవేద్యము లయియున్నవి. ఈకవిత్వములో శబ్దకాఠిన్యము లేకున్నను, అచ్చటచ్చట నన్వయకాఠిన్యము, అర్థగౌరవము, గూఢాశయము గలవు. జీవలక్షణాదులలో లాఁతియద్వైతులకంటె విలక్షణముగ నిందు వ్రాయఁబడినదని సిద్ధాంతలేశసంగ్రహముఁ జూచినఁ దెల్లంబు. ఇది గురుముఖమున నధ్యయనముఁ జేయకున్న నిస్సంశయముగఁ దెలియదు. కావ్యమనుటచే నిమిడికతో వ్రాయఁబడినది. ఇందులో సంసారబంధమోక్షోపాయములు లెస్సఁగ నుండుటంజేసి యిది యద్వైతులకుఁ గడు నాదరణీయము. ఈగ్రంథము సులభమని ప్రస్థానత్రయభాష్యగ్రంథ మెఱుంగని మహా

పండితులు కృష్ణాగోదావర్యాదిమండలములలో దీనిని శిష్యుల కుపదేశించుచున్నారు. ఇది యతిసామానము. మఱియు "స్వయముప్యాతిపరాక్ మోహాయతి" అను గీతాభాష్యోక్తికి నిదర్శనము. ఈ ప్రకరణములకు సరళమగు క్లుప్తవ్యాఖ్య తద్గ్రంథకర్తల సాక్షాచ్ఛిష్యులగు రామకృష్ణు లొనరించిరి. పీతాంబరులనువారుగూడ నింకొక వ్యాఖ్యఁజేసిరి. దానికి మనదేశమం దంతవ్యాప్తిలేదు. దీనికి నింగ్లిషులో బంగాళాదేశీయులు తర్జుమా కావించిరి. తెలుఁగునఁ టీక నేను బ్ర॥ ఏలేశ్వరపు వేంకటప్పయ్య శాస్త్రిలవారిచే వ్రాయింప నెల్లూరుజిల్లావాస్తవ్యులగు బ్ర॥ మ॥ మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రిలవారు తా మాంధ్రీకరించి యచ్చు వేయించుచున్నామని సెలవిచ్చినందున, నా గ్రంథము ముద్రింపలేదు. లక్ష్మీనారాయణశాస్త్రిలవారిటీక అచ్చుపూర్వఁబడినది. అది సులభముగ బోధ్యము. వారిశ్రమ కడుశ్లాఘ్యము. సంప్రదాయము తెలియంగనివారి కది యాదరణీయము.

71. మఱియు నీపంచదశీగ్రంథాంతమందు దిగువశ్లోక మున్నది. "శ్రీమద్ధరిహరో నేన బ్రహ్మానందేన సర్వదా । పాయాచ్ఛ్రప్రాణినః సర్వాన్ స్వాశ్రితాన్ శుద్ధమానసాన్." దీనినిఁబట్టిచూడ నీగ్రంథము హరిహరరాజుకాలమందుఁ జేయఁబడినట్లుగానుపించును. ఈగ్రంథస్థమగు తృప్తిదీపములోని శ్లోకములు తైత్తిరీయోపనిషద్దీపికలో నుదాహరింపఁబడినవి. అది బుక్కరాజుకాలములోఁ జేయఁబడెఁగాన నీహరిహరుఁడు బుక్కరాజునకు జ్యేష్ఠభ్రాత యగు ప్రథమ హరిహరరాజుగాని, బుక్కనికొడుకగు రెండవహరిహరుఁడు కాఁడనియు, నీపంచదశి వేదభాష్యముకంటె ముందనూదితంబని యుఁ దేలునుగాని బర్నెలుగారు నుడివినచొప్పున మాధవులు రచియించిన గ్రంథములలో నిది చివరదిగాదు.

7. వివరణప్రమేయసంగ్రహము.

72. మనదేశమందలి వివిధమతములనుగూర్చి సంగ్రహముగ మాధవులు ఉపన్యాసములను వ్రాయఁదొడఁగి ముందుగ స్వమతమగు శాంకరదర్శనోపన్యాసమును వ్రాసి తర్వాత నితరదర్శనోపన్యాసరూపమగు సర్వదర్శనసంగ్రహమును వ్రాసినట్లు దాని యంతమం దిటులున్నది. "ఇతః పరం సర్వదర్శన శిరోమణిభూతం శాంకరదర్శన మన్యత్ర లిఖితమిత్యుపేక్షితమితి" దీనిపేరు వివరణప్రమేయసంగ్రహము, లేక వివరణోపన్యాసమనియు ననెదరు. వ్యాససూత్రములలో మొదటినాలుగు సూత్రములకు వివృతియగుశంకరభాష్యమునకు 'చతుస్సూత్రి' యనిపేరు. దానిలో నద్వైతము గురుతరశ్రుతియుక్త్యనుభవములతో నుపపాదింపఁబడెను. చతుస్సూత్రి మొదలులోని

ప్రథమాధ్యాయభాష్యమునకు శంకరశిష్యులగు పద్మపాదాచార్యులు పంచపాదిక యను టీకవ్రాసిరి. కాని చతుస్సూత్రిటీకామాత్రమువఱకే ఉపలబ్ధి ప్రకాశశ్రీచరణయతీంద్రులు టీకావివరణ మను విపులవ్యాఖ్యను దానికిఁ బ్రౌఢముగ రచియించి అద్వైతదర్శనమం తయు నయుక్తికముగఁ బ్రపంచముఁ జేసిరి. అందులో నితరమతఖండనముగూడ నున్నది. ఆవివరణము వ్యాఖ్యానము లేనిది దురవగాహమని యెన్నియుండలి ప్రమే యములను వ్యాఖ్యాపేక్షలేకయే సుకరముగ బోధ్యమగునట్లు సంగ్రహము రచియిం చితిమని యీక్రిందిపద్యములో మాధవులు ,,భాష్యటీకావివరణం తన్నిబంధనసంగ్ర హః। వ్యాఖ్యానవ్యాఖ్యేయభావక్లేశహానాయరచ్యతే." అని యాదియందును, ,,సం గృహీతంవివరణం సహాసైర్నిబంధనైః। టీకాయాసంవివాలోకాః శ్రీదంత్వత్రయథా సుఖమ్." అని యంతమందును వ్రాసిరి. ఇది యద్వైతులకుఁ బరమాదరణీయము. దీని యాద్యంతములందు శంకరానంద విద్యాతీర్థులను వరుసగ స్తుతించిరి. ఇందు శబ్దసౌక ర్యము గలిగినను, మీమాంసాన్యాయపూరితము, దుర్నిరూప్యవిషయభూయిష్ఠము, సంగ్రహము, అగుటంజేసి, యీగ్రంథములోఁ గొంతభాగ మిప్పటి వారికి విద్వదావ ధమువలె నున్నది.

73. దీనిలోఁ దొమ్మిదివర్ణకము లున్నవి. ,,అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను మొదటిసూత్రమునకు నాలుగువర్ణకములు, రెండవసూత్ర మగు ,,జన్మాద్యస్యయతః" అను దాని కొకవర్ణకము, మూడవదియగు ,,శాస్త్రయోనిత్వాత్," అనుదానికి రెండు వర్ణకములు, ,,తత్తుసమన్వయాత్" అను నాలుగవసూత్రమునకు రెండువర్ణకములు. వానిలో మొదటివర్ణకములో ముందుగ శ్రవణము విధేయమని స్థాపించి, బ్రహ్మవిచా రము కర్తవ్య మనియు, దానిచే నివర్త్య మగునధ్యాసము ప్రథమసూత్రముచే సూచి తమనియు, యుక్తిసిద్ధమనియు, నుపపాదించి, అధ్యాసకు నుపాదాన మగుభావరూపా జ్ఞానముయొక్క స్వరూపము శ్రుతియుక్త్యనుభవములచే సాధించి, అధ్యాసకు లక్షణ ముఁజెప్పి, అధ్యాసనుగూర్చిన మతాంతరములను జూపి, వానిని నిరాకరించి, అధిష్ఠా నము సద్రూపమనిచెప్పి, అవిద్య అనాదియని స్థిరీకరించి, ఆత్మకు స్వరూపములు స్వప్ర కాశానుభవము లని తెల్లఁగ నుపపాదించి ,,ఇదంఅనిదం" అనునవి అహంకారరూప ములని వ్యవస్థఁజేసి, బ్రహ్మ నిష్ప్రపంచుఁడని ప్రతిష్ఠించి, అధ్యాస నివృత్తిపరంపరఁగ శాస్త్రమునకుఁ బ్రయోజనమని చూపి, వేదాంతవిచారమునకు బ్రహ్మ విషయమనియు, అనర్థనివృత్తి ఫల మనియు, స్థాపించివిషయప్రయోజనములు గలవిగాన బ్రహ్మసూత్రము లవశ్యము పఠనీయములని సహేతుకముగ నిరూపించి, ప్రసంగాగతముగవచ్చిన యిత ర విషయము లనేకములనుఁగూడఁ బ్రతిపాదించిరి.

హిందూదేశపు పూర్వస్థితినిబోలి యిప్పటికిని గొన్ని పూర్వభూభాగప్రదేశములం దీయిక్కట్టు గలదు. ఆయాదేశములవారి సరిహద్దులు మొదలగుబందిపోటువారు దోఁచుకొనుట కయి నిరంతరము తిరుగుచుందురు. తగినయాయుధముల ధరించుకొని జాగరూకుఁ డయియుండనివాఁ డెవఁడును వారిబారికిఁ దప్పిపోఁ జాలఁడు. అంతికాల మేల మనదేశమునం దీభువన సుబ్రిటిషుదొరతనముయొక్క యమూల్య సుగుణమువలన ననుభవించి ప్రాణస్వామ్యములు సురక్షితము లయియున్న వను ధైర్యము నవలంబించి జీవించుచున్న యిక్కాలమందునయితము మనలోఁ బెద్దలకు బందిపోటుభయ మింకను వదలలేదని మన మెఱుఁగమా! ఇప్పటికిని గోదావరీమండలము మొదలగుభాగములందు వ్యవసాయమే వృత్తిగఁ గలవారిలోఁ గొందఱు బజారువెచ్చములఁ దెచ్చుకొనునప్పుడు నయితము మొలలఁ గైజారుల నడలకుండుట మనము చూచుటలేదా? వీరి కిది యనుశ్రుతముగ వచ్చిన యభ్యాసముగాదా? ఈయభ్యాసమునకుఁ గారణము పైని నుడివిన దయియుండునని మన మూహింపఁదగదా?

వ్యవసాయదారుఁడు పొలములో విత్తులను నాటఁబోవునప్పుడు కత్తినిగాని బాకునుగాని ధరించినవాని నొకనిని ధాన్యపుగింజలను దోఁచుకొన వచ్చినవారిని దఱిమివేయుట కయి సహాయముగఁ దీసికొనిపోవుట పూర్వకాలములో నాచార మయియున్నటుల పశ్చిమచరిత్రకారులుఁ గూడఁ గొందఱు వ్రాసియున్నారు. భూమిని దున్నువాఁ డొకఁడును దోపిడి కయివచ్చువారిని వెడలఁదఱుమువాఁ డొకఁడు నుండవలసి వచ్చుటచే నొకఁడు నేయఁగలపని కిరువు రుండుట యావశ్యక మయినందున వ్యవసాయము బహువ్యయకరము గాఁగలదు. ఒకఁడు తానే యనుభవింపఁ గలపంటల నిట్టివిషయములలో నిద్దఱనుభవించవలసివచ్చును. ఇటులు చేసినను స్వామ్యసంరక్షణము తగినంత కట్టుదిట్టముగ నున్నదని చెప్ప వీలులేదు. పొలమును గాచువారినిగూడ నోడఁగొట్టఁ దగినంతమంది దోపుడు కయి వచ్చి వీను కష్టపడి పండించినపంటను దోఁచుకొని పోవచ్చును. ఇది కారణముగ నిట్టిదేశములందు సేద్యము చేయఁబడినభూమి బహు తక్కువగ నుండును. ఆభూమి ధరింపఁ గలవారిలో నిరుపద్రవపా లయిన నిట్టిస్థితిలో ధరింపఁబడనేరరు. అధరింపఁబడినవా రయినఁ గడుబీద లయియుందురు. దీని కంతకుఁ గారణము స్వామ్యము సురక్షితము గా నుండుట యని స్థిరపడుచున్నది.

నాగరికత విస్తరించనిదేశములలో నిది తఱుచుగఁ దటస్థించును. అట్టిదేశీయుఁడు తనకాలములోను, పాటులోను, శ్రద్ధలోను, చాలభాగమును పైనిచెప్పిన దోపిడిని బోలినబాధలఁ దప్పించుకొనుట కయి వినియోగించి జాగ్రత్తపడవలసియున్నది. ఆ సాధించఁ గలవారి నోడించుటకుఁ దగినయాయుధములను సేకరించుకొని

సన్నద్ధుఁడయియుండుటకును, దనకంటెను బలీయులతోఁ బోరాటము దప్పించుకొనుటకయి తగు మఱుఁగుస్థలములఁ జూచుటకును వాఁడు కాలము పుచ్చవలసి యుండును. కష్టపడినను దగినంతగ పంటలను పండించుటకు వీలు గలుగక పోవుటచే దోపిడివారివలన నష్ట మంతగ నుండదు.

బాగుగ వేరు నాటుకొనియున్న నాగరికత గల ప్రభుత్వమునకు లోఁబడి యుండు దేశములో నీమహోపద్రవము నివారణ యగును. ప్రజలు పరులమోసముపాలు గాకుండఁగను వారివలన చిక్కుతొందరలు గలుగకుండఁగను ప్రజారక్షణము చేయుటయే యేలికకు ముఖ్యధర్మము. దీనికొఱకు మంచిప్రభుత్వములోఁ బరదేశశత్రువులవలనను దోపుడుదొంగలవలనను బందిగాండ్రవలనను అభ్యంతరకలహములవలనను ప్రజలకు భయము లేకుండ యుద్ధనావలను సైన్యములను నేర్పడును. దోషులఁ బట్టుకొనుటకయి రక్షకభటులును, వేగువారలును, మరి యితరోద్యోగులును నియమింపఁబడుదురు. న్యాయాన్యాయకృత్యముల విచారించుటకయి న్యాయాధికారులును, న్యాయసభలును నియోగింపఁబడును. అపరాధులసంచరణము లేకుండఁ జేసి వారిబాధను దొలఁగింపఁ గారాగృహములు గట్టింపఁబడును. వేయేల ప్రజాక్షేమమునకును రక్షణమునకును గావలసిన ప్రతిసదుపాయమును గలిగి యుండును. చతురంగబలసేనలకును నావికసేనలకును దొరతనమువా రమర్చు నితరసదుపాయములకును గూడ నగుసొమ్మును ప్రజలే భరించెదరు. అవి యన్నియు మన యుపకారమున కేర్పఱుపఁబడినవి యగుటచే వీని వ్యయభారమును వహించుటకుఁ బ్రజలకు క్రమమే యయియుండును. ఈపనులకొఱకు దొరతనమువారు మనకుఁ బన్నులని, మన మంపునట్టియుఁ దెప్పించుకొనునట్టియు సరకులమీఁద సుంకములను గట్టుదురు. పన్ను లనఁగా దొరతనమువారు జనులను బరిపాలించి సంరక్షించెదరు గాన వారికి ప్రజ లిచ్చు ప్రతిఫలము. ఈ "పన్ను" రూపకమయిన ప్రతిఫలము బందిగాండ్రనుండి తన్నుఁ గాపాడుటకయి బల్లెమునుగాని కత్తిని గాని బట్టుకొని సహాయపడు ననుచరునికిఁ బూర్వభూభాగపు దేశములలో వ్యవసాయదారుఁడు పైనిచెప్పినటుల నిచ్చుకూలివంటి దైయున్నది.

మూఢజనులు దీనిని గ్రహింపఁజాలరు. విద్యావంతులలోఁ గొందఱుగూడ దీనిని గ్రహించియు జ్ఞప్తిలో నుంచుకొనినటులు గనఁబడరు. వారు పన్ను లితరవ్యయములఁ బోలిన యొకవిధ మగువ్యయ మని భావించక పోవుట తటస్థించును. తా మిచ్చుపన్నులకు బదులుగఁ దమకుఁ బ్రత్యుపకారము జరుగుచున్న దనుమాట తెలుఁగకున్నారో కో! ఎఱిఁగియు మఱచిపోవుచున్నటులు గన్పడుచున్నది. యథార్థముగ నాలోచించి చూచిన మనకు వలయుపదార్థమును ద్రవ్య మిచ్చి యెటులు సంపాదించెదమో యటులే

పన్నుల నిచ్చి మనప్రాణస్వామ్యసంరక్షణమును సంపాదించుచున్నాము. బియ్యము నమ్మువానికి సొమ్ము నిచ్చిన మనకు వాఁడు బియ్యము నిచ్చును. గొల్లవానికిఁ జీతమిచ్చి కావలసిన నేయి మజ్జిగలను గొందుము. అటులే పన్నులను చెల్లించినదొరతనము వారు మనలను దోపిళ్ళవలనను హత్యలవలనను భయములేకుండఁగను మానములకు నష్టపడకుండఁగను గాపాడుదురు. ఇట్టిపన్ను లొకానొకసమయమున హెచ్చింపఁ బడుటకూడఁ గలదు. అట్టిసమయములందుఁ బ్రజలు తమకష్టములను దెల్పుకొని యా క్రొత్తపన్నను గొట్టివేయుటకుఁ గలహేతువులను వినయపూర్వకముగ విన్నవించుకొని నచో దొరతనమువారు ప్రజలక్షేమమునే యెల్లప్పుడును గోరుచుందురు గావున, పన్నును గొట్టివేయుట తటస్థింపవచ్చును. మనదినచర్యలో నగము భార్యాపుత్రాదులఁ బోషించుట కయి కష్టపడి యున్నవస్తువుల సంపాదించికొనుట కయి వినియోగించెదము. పన్నులేలేకుండినచో మిగిలిననగము నిటులు కష్టపడి సంపాదించిన దానిని చోరులయు దౌర్జన్యపరులయు పాట్లఁబెట్టకుండఁ గాపాడుటకై వినియోగపర్చవలసి యుండును. మొత్తముమీఁదఁ జూడఁగ నీరీతి వ్యయమే పన్నుల కగుసొమ్ముకంటె నెక్కుడగును. అంతవ్యయపడి యయినను మనకు మంచియేలుబడిలో నుండఁగలిగినంత నిర్భయముగనుండ వీ లుండదని నాగరికతా లేశమయిన లేనిదేశీయులస్థితినిబట్టి ఘంటారావముగఁ జెప్పవచ్చును. వెనుక మనభరతఖండమును బరిపాలించిన క్రూరు లగు ప్రభువులుకొందఱు నిరపరాధులనుగూడ దోఁచి చంపుచు వచ్చిరి. ఇట్టిక్రూరులప్రభుత్వముందు పదిసంవత్సరములలోఁ జచ్చినవారిసంఖ్య యారునన్ను, అరాజకములగు దేశములలో నొక్కసంవత్సరములో జరుగఁ గలఘోరహత్యలను మించియుండవని దేశచరిత్రలను జదువువారికి విశదమే యయియుండును.

2 వ భాగము.

పన్ను లనఁగ తక్కిన యమ్మకపుసరకులకువలెనే మనలను దొరతనమువారు సుఖముగ పాలించినందున మనము వారికిచ్చు మూల్యమువంటి ప్రతిఫలమని తెలిసికొంటిమి. కాని, ఈరెంటిలోను ముఖ్య మగువ్యత్యాస మొకటి గలదు. అంగడిసరకుల నిచ్చి వచ్చిన యెడల మనము సొమ్ము నిచ్చికొందుము, లేనియెడలఁ గొనకయే యూరకుందుము. అట్లుగాక ప్రతివానికిఁ బన్నులను చెల్లించుట విధి యయియుండును. మనము సరిగ (జరీ) యుత్తరీయములను గొననియెడల మనల నడుగువా రెవరును లేరు. కాని మనము దొరతనమువారు విధించినపన్నుల నియమీని వా రూరకుండరు. ఎవఁడయిన మొండిధైర్యమును వహించి "నేను సైనికుల నావికుల రక్షకభటుల న్యాయాధిపతుల రక్ష

ణము రవంత యుండవలెకరయే యింటియాస్తిని గాపాడుకొనఁ గలను. కానఁ బన్నులఁ జెల్లింపవలసిన యావశ్యకము నాకు లేద"ని వాఁదు దొరతనమునకుఁ జెప్పిన వారు "దొరతనము గలదేశమున మాతో నివసించుచున్నంతవఱకును నీకావశ్యకమని తోఁచినను రాజసంరక్షణమును నీవు పొందక తప్పదు. పరదేశశత్రువులనుండి గాపాడుట కయి కల్పించిన యీనౌకాసమూహమును వారి నోడించుట కయి యేర్పడిన సైన్యసంఘములును మా కెట్లు రక్షకములో నీకు నట్టులే. శిక్షింపఁబడనియెడలఁ బ్రజలను పీడింపఁగల దొంగలను, హత్యలఁజేయువారిని శిక్షించి న్యాయస్థానములును శాసనములును మమ్ము రక్షించి మా కెంతసదుపయోగకరములుగ నున్నవో నీకు నంతయే. కావున నేలికకు నీకిష్ట మున్నను లేకున్నను నిన్ను రక్షించుట విధి గావున రక్షణకగువ్యయభారములో నీవంతు పన్నులను జెల్లించుట నీకు విధి యయియుండుట క్రమమే. నీ కట్టి సహాయసంపద యావశ్యక మని తోఁచనిచో దేశమును వదలి యరణ్యములపాలయి పోవలయున"ని చెప్పుదురు.

కావున దేశవాసివై యున్నంతవఱకు నా దేశపాలకులకు వశ్యుఁడైవారికిఁ బన్నులను జెల్లించుట మంచిది, యని భావింపవలెను. ఎవఁడెంత చెల్లింపవలెనో దొరతనమువారే నిర్ణయింతురు. ఈయంశమునఁగూడ నీవిష్టము వచ్చిన సరకులఁ గొనుటకును, దానిని బోలియుండునని చెప్పఁబడిన దొరతనమువారి పన్నులఁ జెల్లించుటకును వ్యత్యాసముగలదు. నీకు నంగడివానికి బేరము కుదిరినచో వస్తువును గొన సమ్మతింతువు, లేనియెడల మఱియొకనివద్దకుఁ బోయెదవు. కాని దొరతన మెట్టిదైనను దానికిఁ బ్రజలు వశ్యులై యుండునటులు చేసికొను సామర్థ్యము రాజునకుండవలెను; లేదేని ప్రజల రక్షించుభారము తిన్నగ నిర్వహింపఁ జాలఁడు. ఇది కారణముగ నెవఁడెంతెంతపన్నును జెల్లించవలెనో దాని నిర్ణయించుపని దొరతనముదై యుండునుగాని ప్రజలది కానేరదు. రాజు, ప్రజలు చెల్లింపవలసినపన్నుల నిర్ణయించి చెల్లించునటుల వారిని నిర్బంధించును. ఈస్వాతంత్ర్య శక్తిని కొన్ని దొరతనములవారు దుర్వినియోగపఱచి ప్రజాపరిపాలనమునకును రక్షణమునకు నగువ్యయముకంటె నధికతరముగఁ బన్నుల విధించి ప్రజలను పీడించుట తటస్థించుచున్నది. కొన్ని దేశములందు ముఖ్యముగ నింగ్లాండుదేశములో జనులు తామే పరిపాలకుల నేర్పఱచుకొని యీదురాచారమును నివారించుకొనుచున్నారు. వారినే మనము రాజ్యప్రతినిధి సంఘాంగికులని యందుము. వారి యనుజ్ఞలేనిదే యేశాసనములుగాని నిర్ణయింపఁబడనేరవు, ఏపన్నులుగాని కట్టఁబడవు. మన దేశమున నేఁటేటజరుగు హిందూదేశీయ మహాజనసభవారు ఇంగ్లాండులోని రాజకీయప్రతినిధిసంఘములో మన హిందూదేశపు ప్రతినిధులు గొందఱుండి

యీదేశపుఁబన్నులు మొదలగువానినిగూర్చి జరుగు నేర్పాటుల నవరింపవలెనని దొరతనమువారిని గోరుటకుఁ గారణ మిదియే.

తాము చెల్లించుధనము దుర్వినియోగపఱుపఁబడఁ గూడదనియుఁ గావలసిన దానికంటె నధికముగఁ జెల్లింపుఁడని తమ్ము దొరతనమువా రడుగరాదనియు రాజుకుఁ దెల్పుకొనుట జనుల కుచితమే. కాని క్రమముగ దొరతనమువారిస్థితి గుర్తెఱుఁగకయు, గుర్తెఱిఁగియు బాగుగ నాలోచింపకయు సుఖకరమగు దొరతనముయొక్క రక్షణమును బొందుటవలనఁ దామనుభవించుచున్న లాభమునకై దొరతనమువారి యెడలఁ గృతజ్ఞత లేనివార నేకులుగలరు. ఇట్టివారు మన హిందూదేశమున బ్రిటిషుదొరతనమువారి ప్రాపుఁ జెందినవారిలో నొకరైన లేరనిచెప్పుట నుల్లెకు తెల్లరంగుపూయుట యంత యనావశ్యముగ నుండును. సొమ్మిచ్చి మనము కొనెడుపదార్థముల కగు వ్యయములోఁ బన్నుకై సొమ్మిచ్చి మనము దొరతనమువారివలన సంగ్రహించెడు ప్రజారక్షణమున కగువ్యయము మిగులఁ దక్కువయైనది. మొదటిపాఠమున బట్టలు, పాత్రలు వర్తకులవద్ద కొనక మనమే చేయఁదలఁచితిమేని యవి యంత బాగుగ నుండకపోవుట యేగాక యధికవ్యయకరములగునవికూడ చెప్పియుంటిమి. అట్టులే దొరతనము వారికి స్వరక్షణార్థము పన్నులీయక మనమే కాపాడుకొనఁ దలఁచెదమేని జనులకుఁ దగిన రక్షణము గాకుండుట సరియేగదా యమితవ్యయముకూడ నగును.

3వ భాగము.

ప్రజలు చెల్లించెడు పన్నులలోఁ జాలవఱకుఁ బ్రస్తుతసంవత్సరపు వ్యయమువలన గతసంవత్సరములవ్యయమువలన కలిగినదేశీయఋణము మీఁదనైన వడ్డీనిత్తీర్పుటక్రింద వినియోగపడును. వెనుక మనదేశపు బ్రిటిషు దొరతనమువారిచేఁ జేయఁబడిన వ్యయకరములగు అఫ్గన్ బర్మా యుద్ధములలో నవి జరిగినసంవత్సరములలోఁ బన్నులరూపకముగ జమచేయఁబడిన మొత్తముకంటె నెక్కువధనము వ్యయపడెను. అపుడు దొరతనమువారు గొప్పగొప్ప భాగ్యవంతులవద్దను నితరులవద్దను వడ్డీ నిచ్చువద్ధతిమీఁద ద్రవ్యమును బదులుగఁ బుచ్చుకొనిరి. ఈఋణములోఁ జాలభాగ మింకను దీర్చియుండలేదు. ఎన్నటికైనఁ దీరునను కొనుటకును వీలులేదు. ఇటులఁ దమ కప్పు నిచ్చినవారికి నిచ్చినధనమున కింతచొప్పున వర్షాశనము నిత్తుమని దొరతనమువా రొప్పుకొనిరి. ఈవర్షాశనము దొరతనమువారు విధించినపన్నులలో నిర్ణయింపఁబడిన భాగములోఁ గొంత నిచ్చెదమని జరిగిన యేర్పాటైయున్నది. ఈవర్షాశనములనే మనవారు గవర్నమెంటు పత్రములని వాడెదరు. ఈపత్రము లితరమైనయాస్తివలెనే మన కిచ్చవచ్చినవారి కమ్మఁబడుటకును విభజింపఁబడుటకును నర్హములై యున్నవి. బీదవాఁ డొకఁడు కష్ట

పడి కొంత మొత్తమును నిలువఁజేసి దానితో గవర్నమెంటుపత్రములఁ గొనవచ్చును. అటుగాకున్న సేవింగ్సుబ్యాంకి యనఁబడు సంచితధనకోశియందుంచి దాచుకొనవచ్చును. ఆసేవింగ్సుబ్యాంకిలో వేసినను దొరతనమువారికి నప్పిచ్చినట్టులనే పర్యవసానమగును. సేవింగ్సుబ్యాంకిలో ధనమును వేసినవాఁడు దొరతనమువారి ఋణదాతలలో నొకఁడై పన్నులలోఁ దన భాగమును వడ్డీక్రిందఁ దీసికొనవచ్చును. దొరతనమువారేదైన నొకచట్టమును నిర్మించి యీదేశీయఋణము లేదనిరేని అనేకులు పాటుపడువారు సైతము నిరుపేదలై పోదురు. బ్రిటిషు దొరతనమువంటి న్యాయపరిపాలకులిట్టులు చేయుదురని కలలోనైన ననుకొన వీలులేదు. రెప్పపాటుకాలములోఁ గాల్పఁబడుటచేఁ బ్రతిఫలమేమియు లేక నష్టమగు మందుగుండు సామానులఁ గొనుటకును వానిని గాల్చువట్టి సిపాయిల దుస్తులకును వాడుకమీఁద చినికిపోఁగల యోడలను చేయుటకును నమితధనము వ్యయపడుచున్నదని మనము విచారించవలసిన విషయమే. సొమ్ము వ్యయపెట్టఁబడినది. దానికైన ఋణమువలన వడ్డీని దీర్చుకొనుటకై యిపుడు ప్రజలనుండి రాఁబట్టెడు పన్నులు దేశమునకుఁగలిగిన నష్టముగాదుగాని స్థానభ్రంశమును బొందిన ధనమై యున్నది. మనమందఱమును పన్నులమూలమున నాఋణమును దీర్చుటకు సహాయపడుచున్నారము. సేవింగ్సుబ్యాంకిలో సొమ్ము వేసినవారును గవర్నమెంటువారి యప్పుపత్రములుగలవారును కూడ దొరతనమువారి ఋణదాతలు. వారు తమకు రావలసినవంతులచొప్పునఁ దామిచ్చిన యప్పుల నీపన్నులమూలమున జమయగు ధనమునుండి తీర్చుకొందురు. కాన నీపన్నులన్నియుఁ దిరుగ బీదకుటుంబములకే చేరుచున్నవి. ఇట్టులని వారెఱుఁగకపోవుట సత్యమే. దేశీయఋణమును దీర్చుటకై పన్నులు గ్రహింపఁబడుచున్నవని తేలుచున్నది ఇట్టులనఁగ దేశీయఋణముమీఁద పెరుగు వడ్డీని తీర్చుకొనుటకగును.

పదియవ పాఠము.

అద్దెయు బాడుగయు.

మొదటి భాగము.

తన వస్తువు నొకఁడింకొకనికిఁ దనకు దానియెడలఁగల యన్ని హక్కులతోను బూర్తిగనిచ్చి యందుకుఁ బ్రతిఫలమును వానివలన ధనరూపకముగ గ్రహించెనేని యీ వ్యాపారమునే లోకులు వాడుకలో "అమ్ముట" "కొనుట" యందురు. ఆవస్తువు నింకొకనిని గొంతకాలమువఱకుపయోగించు హక్కుతోనిచ్చి యందుకుఁ బ్రతిఫలమును

ద్రవ్యరూపకముగ వానివలన గ్రహించెడి యీవ్యవహారమును లోకులు వాడుకలో "అద్దెకిచ్చుట" యనియు "అద్దెకుఁ బుచ్చుకొనుట" యనియు వాడుదురు.

ఇట్టివ్యవహారమును దెలుపు సంజ్ఞావాచకము లనేకములు గలవు. నే నొకనికి గుఱ్ఱముగాని బండినిగాని పడవనుగాని యొక్క వాని కీయ నేర్పఱుచుకొనిన ధనము నిచ్చినయెడల నే నిచ్చుధనము "బాడుగ" యందురు. తానే వాడ్డబాడుగకు కుదిరినపు డనఁగా వాఁడు నాయింటిని గనిపెట్టుటవలనఁగాని నాకొఱకుఁ బనిచేయుటవలనఁగాని వాఁడు పడెడుపాటునకు నేను బాడిగకుఁ బుచ్చుకొనినపుడు వానిని నేను "కూలికి" కుదిర్చితినందురు. వాడుపడినపాటుకు నే నీయనొప్పుకొనిన ప్రతిఫలము సామాన్యముగ "కూలి" యందురు. బండిని గుఱ్ఱమును గాక తనతోటనో దొడ్డినో నాకు బాడుగ కిచ్చినయెడల నే నిచ్చుపైకమును "సిస్తు" అందురు. వాని ద్రవ్యము నే నాకు బాడుగ కిచ్చినయెడల నే నందుకిచ్చు ప్రతిఫలమును "వడ్డీ" యందురు. ఇటుల వేర్వేరుపదము లుపయోగింపఁబడినను పైనిచెప్పఁబడినవ్యవహారములయొక్క ధర్మ మొకటియే యని మనము మఱవఁజనదు. "సిస్తు" "అద్దె" "వడ్డీ" యనుపదముల యర్థము మూటియందును ద్రవ్యరూపకముగ నే నీయ నొప్పుకొనిన ప్రతిఫలమునే సూచించుచున్నది. బదులుగఁ దీసికొనఁబడిన వస్తుభేదము ననుసరించి భిన్నపదప్రయోగము భాషాసంప్రదాయమువలనఁ గలిగినదిగాని యది యర్థముతో సంబంధించినది గాదు.

హిందూక్రైస్తవమతముల ప్రమాణగ్రంథములలో పరులకు ధనసాహాయ్యమును చేసి వడ్డీలు తీసికొనుటవలనఁగాని, యద్దెలఁ బుచ్చుకొనుటవలనఁగాని పాపము లేదని యున్నది. ఋణగ్రస్తుల నొత్తుడు పలుచుట, నష్టపెట్టుటగూడదనియు వారితో న్యాయమార్గమున వ్యవహరించుటగాక దయార్ద్రహృదయముతో వారిని గనిపెట్టుట ఋణదాతలకు విధియనిగూడ గ్రంథములఁగలదు. హిందూమతగ్రంథములలో "అసలు ద్రవ్యముతో సమ మగువఱకు వడ్డి పెరిగినపుడు దానిని (అసలును) మించినవడ్డీని పుచ్చుకొనఁగూడదు" అని గలదు. ధనమును బదులు పుచ్చుకొన్నను మఱియే యితరవస్తువును పుచ్చుకొన్నను రెంటివ్యవహారధర్మ మొకటియే యని పైనిచెప్పియుంటిమి. ఏలయన నాయొద్దనున్న వేయిరూప్యములతో నొకయింటినిగొని దాని నద్దెకిచ్చినను తోటనుగొని యునుకముచేసినను అటులగాక ధనము నగదుగా నే పరుల కిచ్చి వడ్డీలను బుచ్చుకొన్నను మొత్తముమీఁద నంతయు నొకటియే. మొదటి పద్ధతియైన "అద్దె" యని రెండవపద్ధతియైన "సిస్తని" మూఁడవపద్ధతియైన "వడ్డీ" యని చెప్పఁబడును.

రెండవ భాగము.

ఇల్లు భూమి తోట మొదలగు తిరయాస్తి నెల్ల నిచ్చినటుల విక్రయించుటకు నద్దెకిచ్చుటకును దానే యుపయోగపఱచుకొనుటకును స్వాతంత్ర్యము ప్రతిజనునకు నుండవలెను. సొంతభూమి యనునది పేరున కయిన లేక యూరిపశువు లన్నియు నిరాతంకముగ మేయఁ గలభూము లున్నఁ గొన్ని మోటుదేశములు గలవు. ఆదేశపు జనులు తమపశువులను మంచిమేత కయి యూరూరను ద్రిమ్మరుచు గుడారములందె నివసించు పెద్దభిడారు లగుటచేత నాదేశపుభూముల నెన్నఁడు కృషి చేసి పండించుట లేదు. ఏలయనఁ దాము కృషిచేసి యాయూరిని విడిచినచోఁ దమకృషిఫల మింకొకని కబ్బఁ గలదు. మఱికొన్ని దేశములలో నెవఁడు దున్నుకొనిననేల దానిలోని సస్యమును గోసికొని కుప్పకేసికొనువఱకు దానిస్వాధీనములో నుండువాఁడుగ కలదు. తరువాత మఱియొకఁడు దానిలోఁ బ్రవేశించి పండించుకొనవచ్చును. అట్టిసంగతులలో నే వ్యవసాయదారుఁడు నాయాభూములకు వ్యయపడి తగినటుల యెరువును జేసి మడిఁగట్టి నీరు పెట్టుటకుఁ దలకొనఁడు. ఏలయన వానికి జబ్బు వచ్చినను మఱియే యితరాతంకము వచ్చినను దానిని వానిపిల్ల లనుభవించుటకు బదులుగ నొకబలవంతుఁడు దానిని వశపఱచుకొని ఫలమును బొందును, గాన భూమి మంచిసస్యములనీయునటుల సాగుబడి చేయవలె నన్న భూమిని సొంతయాస్తి యయినప్పుడు దానిని గూర్చి నీవు దానవిక్రయాధికారములను వ్యవసాయము చేయుటకుఁగాని యమరకపర్చుటకుఁగాని స్వాతంత్ర్యమును దప్పక పొంది యుందువు.

ఎక్కువ జనసంఖ్యయుఁ దక్కువ భూమియుఁగల దేశములలో నమర్కపుసిస్తు ఎక్కువగ నుండును. దీనికిఁ గారణము విస్పష్టమే! ఇతర వస్తువుల ధరలవలెనే భూమి ధరయొక్కగాని దానియమర్కపు సిస్తుయొక్కగాని తక్కువ యెక్కువలు దీని ననుసరించియుండును. అద్దెలనీయు సామర్థ్యముగలిగి బండ్లుగావలసినవా రెక్కువైయుండి, యున్నచోట బండ్ల సంఖ్యతక్కువగనున్నపు డద్దెలు హెచ్చుగానుండును. అటులనే తగినసిస్తునిచ్చి సేద్యముఁ జేయఁగలవారిసంఖ్య యెక్కువగనుండినచో వారందఱికిని చాలినంతభూమి లేనప్పుడు, దానిసిస్తధికముగ నుండును. వ్యవసాయదారుఁడును ప్రతివాఁడును దనకు సొంతభూమి లేనపుడు సిస్తునకుఁ దీసికొని వ్యవసాయమును జేసి వరి మొదలగు సస్యములవేసి పండించుకొని దానివలన లాభమును బొందవలెనని చూచుచుండునుగద! అటులనే మనకు లేనట్టియు నావశ్యకముగునట్టియు ద్రవ్యరూపకమగు ప్రతిఫలము నీయనిదే లభింపనేరనట్టియు ప్రతివస్తువును దాని విలువకుఁదగినసొమ్ము నిచ్చి సంపాదింప సందేహింపము.

శారీరశాస్త్రి (Physiology) పారంగతుఁడగు హక్స్లీ (Prof. Huxley) పురుషులందు ఉదరనిశ్వాసము(Diaphragmatic respiration) ను, స్త్రీలయందుఁ పార్శ్వనిశ్వాసము (Costal respiration) ను, ఎక్కుడుఁగఁ గాఁ పట్టునని నుడివిన యర్థమును మనము తలపోసితిమేని, పెద్దనసూచించినధర్మము లయ్యైస్త్రీపురుషులఁబుట్టుటకు కారణంబు గన నగుటయేగాక పెద్దనస్వభావధర్మపరిశోధనమునంగలనూత్నశక్తిమనకు వెల్లడియగును. ఇట్లొక మూలనుండి వణఁకఁజొచ్చియు నవ్వలపులాడి తన తత్తఱపాటు బయలు పెట్టక ప్రౌఢతనంబుమీఱ—

> ఇంతలు కన్నులుండఁ దెరు వెవ్వరిఁ జేఁడెదు? భూసురేంద్ర! యే
> కాంతమునందు నున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించు లా
> గింతియ కాక, నీ వెఱుఁగవే మును వచ్చిన త్రోవ చొప్పు? నీ
> కింత భయంబులేక కడుఁ గ్రొల్లిద మైతిమె! మాట లేటికిన్.

అని బదులుపల్కినది—చేలతనమునకును, ప్రౌఢభావమునకును గలతారతమ్యము వీరిరువురి వాక్ప్రవాక్యములందు నెంత చక్కఁగనో తెలియుచున్నది. ‚ఇంతలు గన్నులుండఁ దెరువెవ్వరి నేఁడెదు? ‚ఇంతలేని పెద్దకన్నులు పెట్టుకొని త్రోవయొకరి నడుగ నీకేమి యంధత్వమువచ్చినది' యని చెట్టునరిగ నాతని చేలతనమునకు చేల మాడు (పరిహాసముచేయు) చు నిర్లక్ష్యముగఁ గాఁచు వికము పైకి తోఁచునట్లును ‚చేరడేసి నేత్రములుగల నీకా మేము త్రోవఁజూపఁగలవారము!' అనిచేరల నభినయించుచు నాతని విశాలనేత్రతకుఁజొక్కు గూఢభావము లోఁపలధ్వనించునట్లును; ‚ఇంతటికన్నులుండియు త్రోవకు వెదకులాడుచుంటివా' భూసురేంద్రా! వెఱ్ఱిబాగుల బాపనయ్యవారా!' యని కాకుస్వరము పైకి జనించునట్లును, మాకధికారియకుండ వగురెండవ యింద్రుఁడవే నీవని యాతని నభినందించుట లోన ధ్వనించునట్లును; ‚రహస్యముగ నిం దాడువాండ్రు గ్రుమ్మరుచుండుట దెలిసి వారలఁ బల్కరించుట కిది యొకవంకఁ బెట్టుకొని వచ్చితి' వని ధూర్తత్వారోపణము పైకిఁదోఁచునట్లును, ‚ఒంటరిపాటునకు దరిగానక జవ్వనముడివోవఁ దిరు వేదిరుచున్న సొగసుకత్తెలందుఁగనికరముపొడమి వారలతో నించుక ముచ్చటలు నెఱప దయచేసితివ'ని యాతని మెచ్చుకొనుట లోన ధ్వనించునట్లును; మఱియు, ‚‚నీకింతభయంబులేక కడుఁగ్రొల్లిదమైతిమె?''—‚ఇంతనిర్భయముగ మమ్ముడుగుటకు మేము నీకంత చులకఁదనముగఁ గనిపించుచుంటిమా? ఇంతలో నదె నీవు వశ్యరాండ్రమై పోదుమని నీవెంచుకొను నంతటి తేలికవాండ్రము మేమయిపోతిమా? మంచిది' చూతుము. నీపని యేమిచేయించెదనో!' యని జంకించు వికము పైకిఁ దోఁచునట్లును, ‚నీవిట్లు చొరవచేసి ప్రశంసించుటచేత నిఁక నీకు మేము

వశ్యురాండ్రమై రైతివి' , ఎల్లిదమైతివె—ఎల్లిదము=లోకువ (లోబడినవారము,) అయితివె=కాకే అయితివి' ,మాటలేటికిఁక'—ఇఁక మాటలతోఁ బ్రొద్దుపుచ్చుక' మని యువతి నుత్సహింపుట గూఢభావముగ ధ్వనించునట్లును,—దీనియందు సారస్యము లెన్నియో పుట్టుచున్నవి. ఈధ్వనులు ఛాయామాత్రములుగ సామాన్యశబ్దములందె స్ఫురించుచున్నవిగాని, భట్టుమూర్తి కవిత్వమునందువలె క్లిష్టశ్లేషలచే శబ్దములను విఱుచుట వలనఁ గాదు. ఇట్టి వ్యంగ్య (ధ్వని) వైభవమే కావ్యమునకు శోభ దెచ్చునది. అది యే కావ్యమునకు జీవకళ. దానినివిడిచి కావ్యమునిండ నలంకారములు గూర్చుట నిర్జీవమగుమేన సొమ్ములు దొడిగినట్టిద యగును. ఈజీవకళ పెద్దనపల్కులందు మెండుగఁ గాపట్టు. వసుచరిత్రమందును కొన్ని తావులఁ గాపట్టినను, శ్లేషభ్రాంతిచే నను ప్రాణికంబైనకళ మునఁ బెక్కుతావుల మాటుపడియున్నది. దానిఁ బైకిఁ దెచ్చి యను భవయోగ్యము గావించుకొనుట, మాతఁబడినవానిఁ బైకి లేవనెత్తునట్టిదిగఁ దోచును. ఇది యిట్లుండనిచ్చి ప్రవరుని తరువాతిచర్యను చూడుఁడు. పరులకంటఁబడని మహా పతివ్రతాశిరోమణివలె పెట్టునరి నడుపుచు బెదరింతలు పలికినయామె, తానెవరో ప్రవరునకుఁ దెలుపుకొన్నది. ఈమెకు—"వనవిల్తుశాస్త్రంబు మిముకు లావర్తించు పని వెన్నతోడఁ బెట్టినది." కామశాస్త్రపారాయణ మీయామెకు నిత్యకృత్యము. ఇయ్యటి త్రైకు దేవేంద్రాదుల సభారంగములు 'సాముగరిడీలు.' ఈమెకు—"హాయమే ధరాజనుఁడములు నాఁ జేర్పడ్డ నవనతంత్రంబు లంతయు"లఁట! అయితే ప్రవరుఁడు—

"శా. రంభాభోగముగోరి యాగముల కర్థంబెల్ల వెచ్చించుటల్
అంభోదంబులఁ దాఁచి చెంబ్యజల మాద్యంతంబుఁ జల్లించుటల్
సంభోగేచ్ఛ జనించెనేని మరవేశ్యారత్నము ల్లేరొకో!
సంభోగించఁగరాదె? కానరు జనుల్ జ్ఞానంబు సామాన్యమే!"—

యని యున్నట్లు విరక్తుఁడువలెఁగ నమర్పించు పనికిఁగానే క్రతువు లేర్పడెనని విశ్వసించిన వాఁడుగాఁడు. తాను దేవజాతి వేశ్యకన్యకననియు భోగార్హననియు నామె వెలిఁ బుచ్చుకొన్నది—"బహు రత్నద్యుతి మేనకోదరదరీభాగంబులం బోల్చు' న"స్నిహిత కాహార్యము"నంగరి తన విహారప్రదేశముల "వివిధ మతాంతార సంతానము"లని చూపి —"సర్వోవిచ్ఛిన్న సారంగనాభికాహ్వాతమైపిపాలించు మృగమదంబు" మొదలుగ వెలుంగల మహోదారవస్తు సంతతులకెల్ల నాతనికి యాజమాన్యము నొసఁగఁ జూచి నది. కామోద్దీపితము లగునన్నిటిని జూపి—"భూసురకై లీవకునుమశరాసన! మా యింట విందవైతివి!"—మాయింటికి బ్రాఁతచుట్టమైతివని యాతని మెచ్చరించుచు కని కరమునఁ గటకటఁబడి—"కుందనముచంటిమేను మధ్యందినాలి! పోషహాతిఁ గంది;

వడదాఁకె నొప్పులొలుకు। వచన మస్పృగ్ర్యహంబు పావనముఁ జేసి। బదరికలువాని చను
మన్న"—పాపమా ,,బ్రాహ్మణుండు" ఇంటికడ ,,సత్క్రియాకాండముఁ దీర్ప నేఁగఁ
జనఁగా వలయు"నని తొందరపడుటయేగాని యాతని కిం దేమియు రుచింపలేదు. ఇతఁడు
యజ్ఞాదికర్మకలాపములందు నిరంతరాభిలాషి యగుట, నాకీ లెక్కింగి ,,యజ్ఞకోటులం
బావనము లౌటకుం ఫలము మాకవుఁగిళ్ల సుఖింప నేగదా!' యని యు, ,,నశరీరస్వర్గసుఖము"
నీకిచ్చుచునే నమసితేయుండఁ గర్మనిష్ఠలచే నాయాసపడ నేల యనియు, చవిగొలు
పఁ జూచినది. నీపలుకులు కాముకునకు రుచించునుగాని బ్రహ్మానందాధిరాజ్యపద
విని గోరువానికిఁగా వన—,,ఆనందో బ్రహ్మయటన్న ప్రాఁజదువు వంతర్బుద్ధి నూహిం
పు"మని తర్కమునకుఁ దిగి యింద్రియసుఖమే యానందమని యుక్తి పలికినది. ఇట్టి
కుతర్కముల నెల్ల ఖండించి యాతఁ డీయున్నయు ,,మీసాలపై తేనియల"న్నాఁడు!
తుదకు ,,ప్రాంచద్భూషణ బాహామూలరుచితోఁ బాలిండ్లు వొంగారఁ బైయొంచల్
బోవఁగఁ గౌఁగిలించి యధరంబాసింప—హా! శ్రీహరీ యంచుం బ్రాహ్మణుఁ డోరమోమిడి
తద్భీయాంసద్వయిం బట్టి పొమ్మంచుం ద్రోచె. కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబు
లన్!" ఈకడపటి యర్థాంతరన్యాసము పెద్దనార్యుఁ డెంతబలముగ స్థాపించినాఁడు!
ఈనాటిమానసులలో ప్రవరాఖ్యుని శుద్ధవైదికమును జూచి ఛాందసుఁడని పరిహసిం
పవిరసికులు గడునరుదుగ నుందురని తలంచెదను. వరూధినీవృత్తాంతమున వేశ్యారసి
కతా వ్యాపారము నమితముగ వర్ణించుటచేత నీకథ నీతిబాహ్యముగ నున్నదని కొం
దఱకుఁ దోచవచ్చునేమోగాని యేకపత్నీవ్రతుఁడై ప్రవరుఁడా మోసలలంబడక నిర్వహిం
చెనని చూపుటచేత, నీకార్యము నొరులకంటఁ బడకుండ రహస్యముగఁ జేయు నద
నొదవినప్పుడు మనుజుఁ డాత్రోవంబడక నీతిమార్గము నే యవలంబించుట కెట్టి ప్రాధ
యుశ్చైర్యము నభ్యసింపవలయునో వర్ణించి పెద్దనార్యుఁ డమూల్యమగునీతి నే యిందు
స్థాపించుచున్నాఁడు. ఇఁక గంధర్వుఁడు ప్రవరునిరూపము దాల్చి యామె నువంచిం
చి, మనోరథముఁ బడసిన వృత్తాంతముచేత, లోకములో మాయావి యగువాఁడు కపట
వేషము వేసి యొరులకన్నులఁ గప్పి తనకార్యము నెట్లు సాధించుకొనునో పెద్దనార్యుఁ
డు మిగుల స్వభావానుగుణముగఁ గనఁబఱచినాఁడు. ,,ఒక్కొకవేళ పద్మముఖు లొల్లమి
నే యుదు రొక్కవేళఁ దెన్నక్కువ నాదరింతురు క్షణక్షణముల్ జవరాంద్రచిత్తముల్—
అను నాతని తలంపును ,,తక్కన కేసరంజన దుపాయము లెం దగునిచ్చకంబులం జిక్కఁ
గఁజేసి దాని నతిచిత్తము వట్టి సుఖింప గాఁదగుక"—అను నాతని సంకల్పములను; కొన
సాగి కామినీగోష్ఠిఁ బ్రౌఢములైన యుదుటుచూపుల నొప్పతుదల నాచి" ప్రవరుని
చెయ్వు లనుకరించు నాతనికపటవర్తనమును; ,,తల్లిదండ్రియు నన్నుఁగానని మన

స్తాపంబునం బొక్కఁగా నోఫుల్లాంభోరుహనేత్ర! యేసుఖమతిం భోగించెదవో చెప్పవే!" యను వాఁని మాయాదయనీయతయు, «భవద్దీనతకై వ్రతము విడిచితిన్ బరులకు మేలైనం జాలు శరీరంబైన నుపేక్షింపవలయు"నను నతని పరోపకారచింతయును] మఱియొక తెఱఁగైనఁ దనమోసము బయలుపడి తనకుఁ జావు మూడుననుభయమున «కవయు నెడఁగో వలయుఁ గన్నుఁగవయును మూయంగ భువి నన్యస్త్రీయవ్యవహారము కన్నుఁ దెఱవ నఘముగుఁ దెఱవా" యని ప్రవరునితోడి చేలోకమని యెందునకును సిద్ధపడి యున్నవరూధినితోఁ బొంకుఁ బలికి యామె నోడంబఱుచువైఖరియును; పెద్దనార్యుఁ డెంత స్వభావానుగుణముగ వర్ణించినాఁడు! మరి తనపనిదీఱి, యామెకుఁ జాలేర్పడినవెనుక, నిఁక నచటఁ దడవు మసలిన, తనవంచన బయలఁపడునని యామె దాపునకుం జేరి, తనయడుగులకు పసరు పూసి యుంతదవ్వు రప్పించినయోగి బహుయోజనాధ్వగామి యాగిరికిఁ గుదెంచి కతలుగఁ దనసంసారస్థితు లెల్లనుఁ జెప్పె నని యొకబూటకము పన్ని «పయిఁబరామరిక చొప్పడమిఁబక్వము తప్పి పండఁ బాఱినపొల మెండఁబాఱె" మొదలుగ «లెన్నయుండునె గృహక్షేత్ర లేని బ్రతుక"ని యులుపాయుటకు వగచుచు, «ఎవ్వఁడు మీఁ దెఱుంగక యతిచ్ఛ్యనుభైక్షరతిం జరింపఁగా నవ్వల వంశహాని వ్రతహాని యశోధనహాని పుట్టు"నని ప్రవరునివలెఁ దోఁప భేషజములు పల్కుచు, «ధీరస్వాంతవు వంత నీకుఁ దగునె దివ్యాంగనల్ కోరిదల్ గారె" «వచ్చుచునుఁ బోవుచుండెద వదల నిన్ను శుకకలాలాప నన్నుఁ ద్రికుద్ధినమ్ము"మని, దొంగలాలనలు చేయుచు నిచ్చకములాడి, యుచటు వానిపోయినవిత మతనిశేషమున కింతయుఁ దగియున్నది. మోసకారికి కార్యజయము కలిగిన దని వర్ణించుటచేత నీకథ నీతిబాహ్యముగ నున్నదని యనుకొనఁ బనిలేదు. ఇందుఁ బెద్దపలోప మేమియును లేదు. మూలగాథయం దున్నకథను స్వభావానుగుణముగ వర్ణించినాఁడు. మరియు నిట్టికథయందు స్వభావవిరుద్ధ మేమియును లేదు. «పాపీచిరాయుః' అన్నట్లు దుష్టుఁడును, మాయావియు నగువాఁడే లోకములో కొన్నియెడల జయించుట మన మెఱుఁగుదుము. ప్రవరవేషము వేసికొని వరూధినిని మోసముచేసి యామె నొప్పించి యామెతోఁ గూడిన యీగంధర్వునిచర్య మన యిప్పటిహిందూశిక్షాస్మృతి (The Indian Penal Code) 375 సెక్షను ప్రకారము భ్రమాకల్పితాంగీకార (అనఁగా i.e. Consent, under a misapprehension) కారణమున Rape అను నేరమును వర్ణించుటయె యగును. కాని యుపంథన మగుప్రవరునితోడి కూటమి యొదవ కున్న దేహ మొల్లనని దరిగానని పరితాపంబునంబడి పొరలు వరూధిని యవస్థ, యామెను మిక్కిలి మోహించి తత్రీతిఫలంబడు పీనికి మిగులఁ గనికరముఁ బుట్టించుటచేత నప్తర్షిభార్యలం జూచి మోహించి వారొందవకున్న బ్రతు

కొల్ల వని కృశించు నగ్ని దేవునికి, కామరూపిణి యగుటచేత త్రిరూపంబులఁ జేత నైనవానిం దాల్చి, స్వాహాదేవి భ్రాంతిఁ దీర్చె నని చెప్పిన ట్లీగంధర్వుఁడుకూడ ప్రవర వేషముచేత నామెకుఁ గల కనువెఱ్ఱి దీర్చి యామె మనోభ్రాంతిని చక్కఁబఱచుటచే నామె కొకవిధముగ నుపకారమే చేసినాఁడని చెప్పవచ్చును. వీరి కిరువురకుఁ బుట్టిన వాఁడే స్వరోచి. స్వరోచి, పాపము! తనతండ్రి యెవ్వఁడనుకొనువాఁడో, సంశయము పొసఁగెడు. వేశ్యకుం బుట్టినవాఁడు తాను తరువాత నెంతగొప్పవాఁడైనను, తన తండ్రియూహను దలపోసిన నిట్టిసంశయమునకే గుఱి యగును గదా! ఇది తలపోసి యట్టి వారజాతివృత్తిని మనదేశమున రూపుమాపఁ బాటుపడుదురుగాక! ఇది యిట్లుండ నిండు. ఈస్వరోచి మనకుఁ గల మనువులలో నొకఁడు. బట్టుమూర్తి, స్వభావమునకుఁ గడుదూర మగు శ్రేలితో కొండె నెగయూపు లోనగు నతిశయోక్తులచేత, వారోచితబలసంపన్నునిగ వసురాజును వర్ణించినట్లుగాక, పెద్దనార్యుఁ డీతనిబలపరాక్రమాదులనుగూడ బాల్యారంభముగ స్వభావానుగుణముగ వర్ణించినాఁడు. ఈతని వేఁటవర్ణన మత్యద్భుతముగ నుండి పెద్దనకుం గలకవితాయోచనను జాటుచున్నది. అడవికిఁ దూరమున, వందలము పైనో యేనుఁగు పైనో, గట్టిగ పట్టుకొని కూర్చుండి, భటులు చంపి తెచ్చిన పందులును, పులులను, తాము పొడిచి చంపినవే యని యుత్తరకుమారప్రజ్ఞలు నఱుకుకొంచు, దిగ్విజయముచేసి వచ్చిన ట్లూరుసొచ్చు నిప్పటి కొందఱు రాజకుమారులవలెగాక స్వరోచి చిఱుతతనంబునుండియు వ్యాయామకర్కశశరీరకాయుఁడై ఘాతుకజంతుసంతానములఁ జెండాడి యుద్దండుఁ డయి మెలఁగెను. ఇతఁడు వేఁట చాలించునప్పటికి, రక్కసిచేత వెనుదగులఁబడి మనోరమ యాతనికంటఁ బడెను. ఈరక్కసినే "విసమానములుగాఁగ వసతోడఁ బెనవెట్టి సెట్టంబుగాఁ బ్రేవు చుట్టినాఁడ"ని వర్ణించినది. తాను బాల్యచాపల్యమున చెలులఁగూడి ధ్యానస్తిమితుఁ డగు నొక మౌని కవమానము గూర్చుటచేత నామె కీదుర్గతి గల్గినది. ఈరక్కసి యామెతండ్రియె. ఇతని కీరక్కసిరూపు వచ్చుటకు కారణ మేమన బాల్యమున బ్రహ్మమిత్రుఁడను నొక యాయుర్వేదగురువుకడఁ జేరి తన్ను శిష్యునిగఁ బరిగ్రహింపుమని యితఁడు గోరఁగా నతఁడు:—

> "నటవిటగాయక గణికా। కుటిలవచస్సీధురసముఁ గ్రోలెడు చెవికిన్
> కటువీశాస్త్రము వల దిచ్చట నినుఁ జదివింపకున్న జరగదె మాకున్."

అని, యాతనిని త్రోసివేసెను. మన యిప్పటి పెద్దపాఠశాలలందు విద్యార్థులఁ బ్రవేశపెట్టుకొనుటలో నీసాటిగురుముఖ్యులుకూడ నిట్టి వివేచనమును గమనించు నెడల మన బాలురకుఁ గొందఱికి "నటవిటగాయక గణికాకుటిలవచస్సీధురసముఁ గ్రోలెడు" వారి

తో సహవాసము బలపడక, పాఠశాలావిద్యాసంగ్రహము చేసినవారిలో నందఱకు నీతి కుదురుగ నాటియుండునుగదా యని తోచెడును. ఇట్టిగురువునువాసము చేసి విద్య గఱచుటచేత, నీతనికి ప్రతాపము కలిగినది. ఇట్లు భయంకరాకారుఁడైన రక్కసిని స్వరోచి తలపడినప్పు డాతనిపరివారము వెఱచుఱచి నలుదెసలఁ బాఱిపోవునప్పుడే స్వరోచి ‚‚బుద్ధీంద్రియక్షోభములకుఁ బెట్టని కోట విపదంబురాశి దుర్వికృతికోడ'' మన్న గస్థైర్యమునకుం గలవిశేషణములఁ జెప్పి యుత్సాహపఱచి, ‚‚చెట్టొకఁడు గాఁగఁ బఱచిన చెంచులఁ'' దిరిగి యుద్ధమునకు మరలించినాఁడు. పెద్దవకాలమున, కృష్ణదేవరాయలు చేయుచువచ్చినదండయాత్రలందును, యుద్ధములందును, మగటిమి చూపవలయుచో నిట్లు చెదరిపాఱు క్రమశిక్షితులుగాని మనదేశీయసైనికుల మూకల నాతఁడిట్లు దక్షుఁడై మరల్చుచువచ్చిన విధము పెద్దనార్యుని మదినుండి, యాతఁ డీభాగము నిట్లు సహజముగ వర్ణించియుండును. స్వరోచి బాణగోచరుఁ డగుటయు, శాపమోచనముగ రక్కసితనరూపమును విడిచి యథారూపమునొంది తనకూఁతుం దెలిసి సహజానురాగమున గారవించుచు, స్వరోచికి తాను మేనమామ యగుట చుట్టఱికముఁ దెలిపి ‚మనోరమ' నాతనికిఁ బరిణయంబుఁ జేసెను. ఈమె ‚‚కళలందు రమించుటం జేసి భువి మనోరమయనఁగ'' వెలసినది. దీని సుందరాంగులకు విద్యాసంపదయు యలంకారమన్న యర్థమును పెద్దనార్యుఁడు సూచించుచున్నాఁడు. ఈయర్థ మెఱిఁగి స్త్రీవిద్య నిప్పటివారు బాగుగ పాటింతురుగాక ! ఈమనోరమ తనసుఖముకంటె వారల సుఖము ముందు చేసుఁకొను సుగుణశీలురాలు. అట్లగుటచేతనే వివాహానంతరంబునఁ గ్రొత్తగ భర్తతోఁ దన్నుశయ్యాగారంబునఁ గూర్చినప్పుడు ‚అక్షయానందసంధాయకంబగు క్రీడావ్యాపారంబునకు నిజవల్లభుఁడు దన్ను పలాలించు' చుండ నిట్టివేడుక కంగీరించుటకుముందుఁ, దనవలెనే శాపనిహతులై యడవులంబడి కృశించు విభావసీకళావతు లనుతననెచ్చెలుల రక్షించి తెచ్చుట కాతని వేఁడుకొన్నది! స్వరోచియు నిజోపభోగమునకంటె నార్తరక్షణమె ముందుగఁ జూచినాఁడు. చిరకాలమునుండి యన్యోన్యసౌందర్యాదిలక్షణముల నొండొరుఁ జూచుకొనుచున్నకతమున ననురాగముచే నువ్విళు లూరు నారింభియోనను లయ్యుఁ ‚విమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకులై' వెలసిన వీరిగుణకథన మెంత నీతిదాయకముగ నున్నది! బట్టుమూర్తి కావ్యమునందలి ‚సమంజసవచనచాతురీరంజిత' యనుమంజువాణివలె మాటలలో నె కాకుండ, నీమనోరమ ‚క్రియ' లోఁగూడఁ దనవిద్యాపరిపాకమునకు సఫలత గనఁబఱుచుట పెద్దనార్యుని కవితాసంపదకు సత్ఫలముగదా ! ఇట్లుచని, విభావసీకళావతుల శాపరుజలఁ బాపి వారల నెప్పటిరూపసంపన్నలఁ జేసినందుకుఁ బారితోషికముగ నా కన్యలు తమ్ము స్వరోచికి కానుకర్పించుకొనిరి. ఇట్లప్రయత్నపూర్వకముగ ననివార్యలై

సంఘటించిన కాంతారత్నముల ముప్పురను బరిణయంబై స్వరోచి "గంగాతరంగి తరంగదుత్తుంగశిఖరశీతసైకతోత్కరము" లు మొదలగు ప్రదేశముల విహరించుచు విష్టపభోగము లందుచు "దక్షిణనాయకుఁ" డనఁ జెన్నుమీఱెను. ఇట్లుండి వీరియందు వరుసగఁ గుమారులంబడసి వారల కెల్ల రాజ్యపట్టములఁగట్టి, తన బహుభార్యాత్వము న కేవగించుకొని—"ఆరయ నిట్టిరోఁతలకు నాలయముల్ జలజాక్షు లేటికిన్ వీరల తోడి సంగమిఁక వీడెదనంచు" సంకల్పించుకొని, వైరాగ్యవృత్తి నవలంబించెను. బహుభార్యలకు దారముగట్టి వారల నంతిపురంబుల కప్పగించు నిప్పటి కొందఱు ప్రభువు లట్లు గడఁగుటకుముం దీపద్యార్థమును పాటించు పెడల నెంతకీర్తిగాంతురు! ఇట్లు విరాగుఁడై యరణ్యములఁ గ్రుమ్మరు స్వరోచికి వనదేవత యొకయాఁడులేడిరూపమునఁ బొడకట్టి యాలింగనమాత్రమునఁ దన్ను వలాలింప వేఁడిన నతఁ డట్లుసేయుడు నయ్యది నిజరూపమున మూర్తిభవించెనఁట! ఇయ్యాడులేడిపలుకులనుండి పెద్దనార్యుఁ డొకనీతిరత్నమును—"అన్యజాతులయందు నాసక్తుఁ డగువానిఁ దమక మెందవిఛాడఁ దలఁచుకొంటె మరణమైన మేలు మది విరక్తింపంగ"—నని భర్తల బారిణులగు కేళ్యల యిండ్లకడ బానిసలై మెలంగుచుండ మఱల మొక్కట్టియే శరణంబుగా నగుచు హిందూ సుందరుల దురవస్థను జాటుచున్నాఁడు. ఇట్లు మానిని యాకృతిఁ దాలిచిన దాని గర్భమునుండి యొకపుత్రుఁడు పుట్టినాఁడఁట! ఇతఁడే స్వారోచి. ఇతనిపుట్టుకను జెప్పునదిగనుకనే యిది స్వారోచిషమనుసంభవము. ఇతఁడు "శాంతిదాంతి దయాసత్యశౌచనిరతుఁడై" విష్ణుదేవుని సాక్షాత్కరించుకొనెనని యాతని దశావతారము లనువర్ణించి పెద్దనార్యుఁడు దవకుం గలవిష్ణుభక్తిని సూచించుచు కథ ముగించుచున్నాఁడు—

బట్టుమూర్తి కథాకల్పన—వసుచరిత్రకథ నొక్కవాక్యములోఁ జెప్పవచ్చు ననుట నిక్కమె. చేదిదేశమున కేలిక యైనవసురాజు తనరాజధాని యగు నధిష్ఠానమున కఱుతఁ బాఱు "శుక్తిమతి" నదియం దెచ్చటనుండియో వచ్చి వ్రాలిపడి, యా నది నడ్డగించి పట్టి బలాత్కరింపఁ బూనినకోలాహలుఁ దను నడఁగొండను, కాలిక్రేలితో మింటికెగమీటి యొకమూలఁ బాఱవైచి యిది చూచి తనతో సఖ్యము నాటింప వచ్చి యింద్రుఁడు పారితోషిక మిచ్చిన దివ్యవిమాన మెక్కి స్వర్గమర్త్యలోకముల నొక్కటేత్రోవగ సంచరించుచుండి, పదపడి తాను కేళీశైలముగ నాదరించిన యు కోలాహలాద్రి (కాఁబోవు మామగారి) మీఁద నొక్కవసంతర్తుసమయమున కేదశ చెలికానితో నెక్కి విహరించుచు నందు వీణవాయించు నొక్కయువతిఁ గని యాకొండకును నదికిని పైతృకములునఁ బుట్టినగిరిక యనుట యామె నెచ్చెలులవలనఁ దెలిసి, తనకు

జాడ చెప్పవచ్చిన నర్మసచివుని వెంబడిఁ గొండొకయదను గల్పించుకొని యామె సమక్షమునఁ బ్రవేశించి, యొకరికొకరు చూచుకొనుటచే నిరువురకును మోహ మగ్గల మగుటయు—నంతలోన నొకొండొక నెపముమీఁదగిరిక యదృశ్య యగుటయు నెంచికొనుచు నింటికి మరలి, గిరికావిరహవేదనం బడి పొరలుచుండి—యంబరోత్పతనకౌశలమున గిరిక నెచ్చెలి యగు మంజువాణి తననగరికి గిరి వచ్చి తాను బడువిరాళి తెఱఁగు నరసికొంచుఁ బోయి నివేదించుటచే సంతుష్టాంతరంగురా లయియున్న గిరికను మఱునాఁడు తనకొఱకు నడుఁగ నేగి దేవేంద్రుఁడా మెతల్లిదండ్రులవంక బంధువుల నెల్ల రావించి కోలాహలపురమను నొకపేరు గల్పించి పెండ్లిసన్నాహమంతయుఁ గావింప—నచటికిఁ దరలి వెడలి గిరికకు మంగళసూత్రముఁ గట్టి యింద్రాదులు గట్నములు చదివించిన దివ్యవస్తులఁగొని మఱఁది యగు వసుపదునిఁ దనకు సైన్యాధిపుఁ గావించుకొని—యుత్తమామలు బుద్ధులు సెప్పి యనిపిన పెండ్లికూఁతును దనయరదమునఁ గూర్చుండఁ బెట్టుకొని యాకాశవీథిని నిజపురంబు సొచ్చి క్రొత్తపెండ్లికూఁతుతో నిష్టకేళిఁ దేలుచు నుపరిచరవసువనఁ బరఁగి ధర్మరక్షణము సేయుచుఁ బ్రజాపరిపాలన మొనర్చుచుండెను. ఇందుఁ గేవల సాహిత్యప్రజ్ఞ దక్క కథాసంసృష్టిగాని లోకానుభవమును బోధించు స్వభావవర్ణనములుగాని పెద్దనకావ్యమునందువలెఁ జూపట్టవు. పాత్రగుణకల్పనావిషయమున స్వరోచివలె బహుభార్యాసక్తుఁ డగుదక్షిణనాయకుఁడుగఁ గాక వసురాజు ఏకపత్నీవల్లభుఁ డగు ననుకూలనాయకుఁడుగ వర్ణింపఁబడినాఁడు. మూలకథయందుమాత్ర మిట్టులు చూపట్టదు. మఱియు స్వరోచివలెఁగాక స్వభావభిన్నముగ నారోపితబలసంపన్నునిగ నితనిఁ గవి వర్ణించినాఁడు. వరూధినివలెఁగాక గిరిక ముగ్ధగ వర్ణింపఁబడినది—నాటకసంప్రదాయముల నిందు విస్తరింప తలంపున విదూషకుని నొకని, రామభూషణుఁ డిం దధికముగఁ గల్పించినాఁడు. కాని యాతనిని "పరమహాస రసప్రతిభాప్రభావుఁ డ"ని చెప్పుటయేగాని యీపాత్రమూలకముగ దృశ్యప్రబంధోచిత మగు హాస్యరసము నేమియుఁ గవి తీసికొని రాలేదు. ఇట్లు కవి చేసియుండినయెడల నమితవర్ణనలచే విసుగు పుట్టించు నీకావ్యమునఁ జదువరులకుఁ గొంత తెఱపి గలుగుచుండును. పెద్దన మార్గము ననుసరించి కథాసందర్భమును బెంచినాఁడుగాని వర్ణనాసందర్భమునను పాత్రోచితసంభాషణాసంవిధానమునను పెద్దనకుఁ గల మార్దవ నైపుణ్యములు రామభూషణునకుఁ బట్టువడ లేదు. ఇందు కొకచిన్నయుదాహరణము:—విదూషకుఁడు "వీణవాయించు నొకయలివేణిఁ గంటి" నని తాను ముందుగఁ బోయి గిరికను జూచి వచ్చితి నని వసురాజున కెఱుకపఱచుచు నామె సౌందర్యలక్షణములు తానుగఁ జూచి నట్టివాతనికడ వర్ణించుసందర్భమున—'వనితపాదములు' 'కలికిచెక్కులు' 'వెలఁదివేనలి'

ఇందు విషయమయి యీమెమనమునం దనేక యూహాలుకలిగియున్నవి. ఇప్పుడు పాఠశాలలయందుఁ జెప్పెడి పురుషవిద్యయందేమి, స్త్రీవిద్యయందేమి యనేక సంస్కరణములు చేయవలయునని యీమె యభిప్రాయము. స్త్రీవిద్యనుగుఱించి యీమె యనేక గ్రంథములను వ్రాయఁదలఁచి యున్నది. కాని మన దురదృష్టమువలన నామెకు గ్రంథరచనచేయుటకు సమయమే చిక్కకయున్నది. ప్రాతఃకాలము ఆఱుకొట్టినప్పటినుండియు రాత్రి పదికొట్టువఱకు నామె యేదో యొకపనిలోనే యుండును!

తనకుఁగలిగిన యమిత విద్యవలనను, విద్వాంసుఁడును రసికుఁడును అయిన భర్త యొక్క సహవాసమువలనను ఈమె అత్యంత ఉన్నతములయిన మతములను (అభిప్రాయములను) గ్రహించినది. అయినను దేవుఁడు, దైవభక్తి, ముఖ్యములయిన వ్రతములు మొదలయినవానిని విడిచినది కాదు. కాని యీమె యన్ని వ్రతములకంటెను 'పతిభక్తి' యను వ్రతమునే యెక్కువగా నెంచుచుండును. పతినిఁ బ్రతి దైవముగా నెంచి, ఆయనను సంతుష్టునిగా నుంచవలయునని యెల్లప్పుడును యత్నించుచుండును. నేఁడు రఖమాబాయి గారికి సౌభాగ్యమును, సంపత్తియుఁ, సంతతియుఁగలదు; గొప్పయధికారము గలదు; రాజసంస్థానమునందు మాన్యతగలదు. ఇవియన్నియుఁ జూచి ఈమె 'చాలసుఖి'యని కొందఱనుకొనియెదరు. కాని యీమె యిన్నిసంపదలుండినను సదా మనసునందు విషాదముగానే యుండును. అందుకు, డాక్టరు కృష్ణాజీగారి అంగవైకల్యమే కారణమని చదువరు లిదివఱకే గ్రహించియుందురు! ఎల్లప్పుడును తనపతియొక్క హతాశస్థితి కనులఁబడుచుండుటవలన రఖమాబాయిగారు రేయింబగలును చింతామగ్నలయి యుందురు. గొప్పవిద్వాంసుఁడును, రసికుఁడును, గుణియు, తనహితకర్తయు నయిన పెనిమిటి యింట కూర్చుండుటయు, తాను ఉద్యోగము చేయుటయు, తనపేర లోకులలోఁ బ్రసరించి తన్నే లోకులు నుతించుటయు నీమెకెంతమాత్రమును నిష్టములేదు. ఆమె యప్పుడప్పు డిట్లనును. "పురుషులు ఇంటఁ గూర్చుండి, స్త్రీలు నౌకరీచేయుట మిక్కిలి ఖేదకరము. ఐనను ఈశ్వరుఁ డిట్టియోగము మాకుఁ దెచ్చినందున కెంతయుఁ జింతిల్లవలసి యున్నది. పిల్లలనందఱిని నెటులయిన సంరక్షించవలయునని యీపని చేయుటయే కాని యిందువలన మనసునకు లేశమయిన సంతోషములేదు. ఈజగత్తునందు కాలము నౌకరీతిగాఁ గడపవలయునని ఈ యుద్యోగము చేయుచున్నానుగాని వేఱుకాదు. నాకర్తవ్యము నేను చేయుచున్నానే గాని యెక్కువచేయుటలేదు" ఆమెకు పతియొక్క వికలాంగత్వమునుగుఱించి తోచు మనోదుఃఖము, ఈమాటలవలన వెల్లడియగుచున్నది. పరపురుషులతోఁ గూర్చుండి సిగ్గువిడిచి యీమె యెన్నడును మాటలాడదు. వారితో మాటలాడుపనివచ్చినయెడల లేచి నిలువఁబడి, ప్రక్కకుజరిగి మాటలాడును!

లేడీసూపరింటెండెంటుపని నిర్వహించునంత విద్యగలిగి, సంసారభారమంతయు వంటరిగా భరించునంత సామర్థ్యముగలిగి, యింతె వినయము, సదాచరణము, నిస్సీమపతిభక్తియుఁగలిగిన పతివ్రతను చూచినచో నామెయందు పూజ్యభావ మెవ్వరికిఁ గలుగకుండును! మిస్ లిటిల్ దొరసానిగారు ఉద్యోగము వదలి వెళ్లునప్పుడు, ఆమె రఖమాబాయిగారిని ప్రేమపూర్వకముగాఁ జూచి, పోయివత్తునని చెప్పెను. అప్పుడే, దొరసానిగారు "మీ ఆనవాలుగా మీ ఫోటోగ్రాఫు (ప్రతిమ) దింపుకొని యొసను." అని రఖమాబాయిగారిని అడిగెను. కాని తానేమియు గొప్ప దేశోపకారపు పని చేయనందునఁ దన ప్రతిమ దింపించుకొనుట తన కిష్టములేదని రఖమాబాయిగారు వినయముతో విన్నవించుకొనిరి! ఆహా! ఏమి యీలీనత!! మిస్ లిటిల్ దొరసాని తనప్రతిమ నొకదానిని రఖమాబాయికిచ్చి, యింటికిఁబోయి ఆమెకు నామెయడుగనిదే, యొక సర్టిఫికట్టు (యోగ్యతాపత్రిక) వ్రాసి యింటికిఁ బంపెను! ఈ పత్రికయందు రఖమాబాయిగారి సుగుణసంపదలను మనఃపూర్వకముగా వర్ణించియున్నందునను, అంతకంటె నధికప్రేమతో నెవరును వర్ణింపఁజాలరనియు నాపత్రిక నిం దుదాహరించుచున్నాను:—

"చదువుచెప్పెడి స్త్రీలకుఁ జదువు చెప్పుటకయి స్థాపింపఁబడిన పాఠశాలయందు, శ్రీ. రఖమాబాయికేళోకరు, కొన్ని రోజులనుండి, విద్యచెప్పుటయందుఁ బ్రవీణురాలయి యున్నది. స్త్రీలకు విద్యగరపుటయం దామె మహోత్సుకురాలయియుండును; ఇట్టి యీమె యుత్తమోదాహరణమువలన స్త్రీవిద్య యధికముగా విస్తరించినది. ఇట్టి తెలివిగలిగినట్టియు, సహాయముచేయునట్టియు అసిస్టంటు (సహాయకారిణి) దొరకినందుకు నేను ఆమెకుఁ గృతజ్ఞురాలనయి యున్నాను. ఈమె మహా సద్గుణవతియయి పరోపకారవిషయమయి సదా తత్పరురాలయి యుండును. ఈమెవద్ద నభ్యసించిన యుపాధ్యాయినులు కోలాపూరుసంస్థానమునం దంతటను, నిండియున్నారు. ఈ యుపాధ్యాయినులలో ననేకు లెచ్చటెచ్చటికి వెళ్లిరో, అచ్చటచ్చట రఖమాబాయిగారివలెనే యాచరించి, జనులకు మేలుచేసి, అచ్చటి వారినందఱిని సంతోషపెట్టుచున్నారు. రఖమాబాయిగారుకులీన స్త్రీయనియును, సుశీలపత్నియనియును, అనుభవికమాతయనియును, ఉత్తమ యుపాధ్యాయిని యనియును, ఇన్నిరీతుల నీమెయందు నాకుఁ బూజ్యభావము గలదు. ఈమె శ్రేయస్సును బొందుచున్నదని విని, నాకెల్లప్పుడును సంతోషమేయగును."

ఆగష్టు ౨౦, ౧౮౯౫.

(దస్కతు) ఎచ్. లిటిల్.
లేడీ సూపరింటెండెంట్. ఫీమెల్ ఎడ్యుకేషన్."

పరదేశవాసినియగు మిస్. లిటిల్ గారిచే నింత స్తోత్రమును బడసిన సౌ. రఖమా బాయిగా రెంత సద్గుణవతియైనది, యెంత విద్యావతియైనది, యెంత వినయశీలయైనది, చదువరులే యోచింపఁగలరు.. స్త్రీవిద్యా స్వాతంత్ర్యము లక్కఱలేదని చెప్పెడివారి కీమె కుఠారమై జన్మించినందున, భరతఖండములోని లలనలకందఱికి నీమె లలామభూత యని చెప్పవలసియున్నది.

ఓసహోదరీమణులారా! సౌ. రఖమాబాయిగారి చరిత్రమువలన మీ రనేకోపదేశములు గ్రహింపవచ్చును. 'కుమారీశతకము' 'మానినీశతకము' మొదలయిన గ్రంథములవలె నిదియు మీకొక యుపదేశశతకమే. మీరందఱును సౌ. రఖమాబాయిగారివలెఁ జేతనయినంతవఱకు విద్య నభ్యసింపుఁడు. విద్యవలన లాభము లనేకములుగలవని మీకుఁ దెలిసినవిషయమే. సౌ. రఖమాబాయిగారివలె మీకందఱికిని నుద్యోగము చేయవలసిన యావశ్యకము లేకపోయినను, గృహకృత్యములయందు, శిశుపోషణాదులయందు మీవిద్య మీకుఁ జాల సహాయకారి కాఁగలదు. కనుక పెల్లమ్మగారియింటను పుల్లమ్మగారియింటను ప్రొద్దుపుచ్చుకొనక, తండ్రులవద్దనో, భర్తలవద్దనో, అన్నలవద్దనో, మఱఁదులవద్దనో, విద్యాభ్యసనము చేయుఁడి. విద్య నేర్చుకొని అందునకయి గర్వపడక, సౌ. రఖమాబాయివలె విద్యతోఁగూడ వినయాది సద్గుణములను స్వీకరింపుఁడి. సౌ. రఖమాబాయిగారివలెనే మీరు పతిభక్తియందధిక తత్పరురాండ్రయి, విద్యారహితలయిన భార్యలకంటె విద్యాసహితలయిన భార్యలే, సంసార సుఖమును అధికముగా వృద్ధిఁజేసెదరని, సోదాహరణపూర్వకముగా సిద్ధాంతీకరించి, కొందఱు జనులయందుఁగల స్త్రీవిద్యాద్వేషమును తొలఁగించి, దేశహితమును సమకూర్చుఁడు. ఇట్లీమె పవిత్రమయిన చరిత్రములోనుండి మీ రనేకోపదేశములను గ్రహింపవచ్చును.

తుదకు సౌ. రఖమాబాయిగారు అనేకసంవత్సరములవఱకు బ్రతికి సౌభాగ్యము, సత్తు, మొదలయిన సకారముల నవిచ్ఛిన్నముగా ననుభవింతురుగాక యనియు, ఆమెవలన నీ దేశమందంతటను స్త్రీవిద్యాభివృద్ధియై యీదేశము బాగుపడునుగాక యనియు, ఈశ్వరుని అనన్యభావముతోఁ బ్రార్థించి యీచరిత్రమును ముగించుచున్నాను.

కర్మదేవి.

తే. గీ. ప్రాణిలోకంబు సంసారపతిత మగుట
వసుధపైఁ బుట్టి గిట్టనివారు గలరె
వారిజన్మంబు సఫల మెవ్వారివలన
వంశ మధికోన్నతి వహించి వన్నెకెక్కు.

మనభరతఖండమున నవతరించి, తమసత్కార్యములవలనను సద్గుణములవలనను దేశము నలంకరించిన స్త్రీరత్నములలో ననేకులకు రాజపుత్రస్థానమే జన్మభూమి యై యున్నది. రాజపుత్రానాయందలి క్షత్రియవీరులు తమశౌర్యమువలన స్వదేశమున కెటులు కీర్తికారణులైరో, అటులనె క్షత్రియస్త్రీలును పురుషులు సంపాదించుకీర్తిని వృద్ధిపఱచినవా రయి రని చెప్పుటకు నెంతమాత్రమును శంకింపఁ బని లేదు. ఇటు వెనుక నాలుగువందలసంవత్సరములనుండియు రాజపుత్రస్థానముయొక్క స్వరూపము మాఱి, యది వీరపుత్రజనని యనునామమాత్రావశిష్ట మయియున్నది. కాని యంతకుఁ బూర్వ మచటిరాజపుత్రు లన్న, నన్నిదేశములవారికిని కాలాంతకులవలె గానఁబడు చుండిరి. అటులనే యచటిరాజపుత్రస్త్రీ లన్న దృఢనిశ్చయవిభూషిత లనియు, సద్గుణసంపన్న లనియు, పరమపతివ్రత లనియు ప్రసిద్ధిఁగాంచిరి. ఇట్లు తమయపూర్వసద్గుణపుంజమువలన దేశమున కలంకారభూత లయిన యనేకస్త్రీలలో కర్మదేవి యొకతె. ఈపతివ్రతాతిలకము మార్వాడదేశములోని ఔరింత్ అను సంస్థానమునం దుదయించెను. ఈమెజన్మకాలము పదవశతాబ్దప్రారంభ మని తోఁచుచున్నది. ఈమె మోహిలరాజమాణిక్యరాజా కూఁతురు. కర్మదేవి యత్యంతసురూపవంతురాలును, సుగుణసంపన్నురాలును, అయినందున బాల్యమునుండియుఁ దల్లిదండ్రు లామెను తమప్రాణములకంటె నధికముగాఁ బెంచుచుండిరి. పిమ్మట నామె పెరిఁగినకొలఁదియు వీరులచరిత్రములను వినుటయం దత్యంతాసక్తి గలిగి, జననీజనకుల నెప్పుడును ఆసంగతులనె యడుగుచుండెను. వారును తమముద్దులకూఁతురిని సంతోషపెట్టుట కయి యాబిడ్డ కనేకప్రాచీనశూరులచరిత్రలనే చెప్పుచుండిరి. కాన కర్మదేవికి నితరసంభాషణ లేవియు రుచింప కుండెను. ఆమె యుల్పవయస్కురా లయినను జ్ఞానముచేఁ గడువృద్ధురా లయినందున వృథాసంభాషణ, సోమరితనము మొద లయినవాని యం దత్యంత తిరస్కారము గల దయి ప్రాచీనయోధుల కథలను వినుచు వారినే దైవ

తుల్యులనుగా భావించి, మానసమునం దెల్లప్పుడును పూజించుచుండెను. జశల్మీరుని భట్టిరాజ్యములోఁ జేరిన పూగల్‌పరగణాధిపతి యగు రాణారణంగదేవుని పుత్రుఁడయిన సాధునామధేయుని యసమానపరాక్రమ మెల్లప్పుడు నామె కతిప్రియముగా నుండెను. ఆవీరునిచరిత్రము వినినపిదప మఱియొకరిచరిత్రము వినుట కామెకు నిష్టము లే దయ్యెను. ఆ తేజోనిధి యనేక దేశములను జయించి శౌర్యమునం దభిమన్యుతుల్యుఁ డని కీర్తిని సంపాదించెను. నాగూరు మొదలు సింధునదపర్యంతము దండు వెడలి యనేకవీరుల ననేకసారుల నోడించెను. రాజు లందఱా యన కతిభీతు లగుచుండిరి. సాధు దండు వెడలినప్పు డెల్లను పూగలనగరముమీఁదనుండియే పోవుచుండెను. కావున ఆనగరమునందుఁ గలవా రందఱును ఆయనసౌందర్యమును, శౌర్యమును, సద్గుణములను పూర్తిగా గుర్తెఱిఁగి యుండిరి. కర్మదేవితండ్రి యగు మాణిక్యరాయలు సాధును మిక్కిలి మన్నించి యప్పుడప్పుడు తనగృహమునకుఁ దోడుకొని వచ్చి, తగిన మర్యాదలు చేయుచు వచ్చెను. తండ్రితో సాధు ప్రసంగించుసమయమున కర్మదేవి చాటుననుండి వారిప్రసంగము మిక్కిలి యుత్సుకతతో వినుచుండెను. ఆ ప్రసంగము లామె కధికోల్లాసమును, ఆనందమును కలిగించెను. క్షత్రియస్త్రీలమనస్సులు క్షాత్రతేజమునకు నివాసస్థలములు. రాజపుత్రస్త్రీల *జహార్‌వ్రత మనుశబ్దము వినఁగానే యెట్టివారికిని వారియెడ గౌరవబుద్ధి గలుగకుండునా? ప్రాచీనరాజపుత్రస్త్రీలయం దట్టిక్షాత్రతేజ ముండెనో యట్టితేజము కర్మదేవియం దుండుటవలన, నామెకు వీరులను గుర్తించునట్టి శక్తి గలిగెను. ఆమె సాధుపరాక్రమము విన్నకొలఁదిని, చూచినకొలఁదిని ఆయనయం దధికప్రేమ కలదియై, బద్ధానురాగ యయ్యెను. ఇట్లుండ నొకదినము కర్మదేవి తనమేడగచ్చుపైనుండఁగా నామేడక్రిందుగా సాధు పోవుట తటస్థించెను. ఆసమయమునం దాయిరువురును ఒకరినొకరు చూచిరి. సాధు తానామెను చూచియు లోకుల కాసంగతి తెలియకుండుట కయి యచటినుండి త్వరగా వెడలిపోయెను. కాని ఆయనమన స్సంతయుఁ గర్మదేవి మయ మయియుండెను. కర్మదేవియును నాటినుండి సాధునందు నధికాదరము కలదయి, ఆతనిఁ దప్ప మఱియొకరిని వరింప నని నిశ్చయము చేసికొనెను. ఇట్టియపూర్వప్రేమ యామెతలిదండ్రుల కింతమాత్రమును తెలియ లేదు. కూఁతునకు యుక్తవయస్సు రాఁగా జననీజనకు లామెకు వరుని శోధించుచుండిరి. ఇట్లు వెతకివెతకి మండరాధిపతి రాజాచండ్ అనునృపతి

---

* చిత్తూర్‌కోటపై అల్లాఉద్దీన్ ఖిలజీ యను తురుష్కుఁడు దండెత్తివచ్చినప్పుడు అచ్చటిరాజపుత్రస్త్రీలు తమపాతివ్రత్యసంరక్షణార్థ మయి యగ్నిలో దుమికిరి. ఈయగ్నిప్రవేశమునే జహార్‌వ్రత మనియెదరు.

యొక్క చతుర్థపుత్రుఁడగు అరణ్యకమల్లుఁ డనువాఁడు రూపవంతుఁడును, శౌర్యవంతుఁడును, ధనవంతుఁడును, ఐనందున కర్మదేవి వానికిచ్చి వివాహముచేయ నిశ్చయించిరి. ఉభయపక్షములవారికిని సమ్మతి యైనందున లగ్ననిశ్చయము చేయఁబడెను. కాని యాలగ్నదినము సమీపించినకొలఁదిని కర్మదేవి కంతంత నధికాధిక విచారము గలుగుచుండెను. ఆమె యంతకుముందె తనమనమునందు సత్పురుషుఁడైనసాధును భర్తనుగా వరించెనుగాన నితరపురుషుల నెవ్వరిని వరియింప నొల్లదయ్యె. మండ రాధిపతికుమారుఁ డగుఅరణ్యకమల్లుఁడు, కర్మదేవి సౌందర్యమున కధికమోహితుఁడై తనవలెనె కర్మదేవియుఁ దనయం దధికానురాగము గలదై వివాహదినముకొఱ కెదురు చూచుచున్నదని తలఁచెను. గాని శుభ్రాకాశ మాకస్మికముగా మేఘాచ్ఛాదితమై ప్రచండవర్షము కురియుననియు, కొంచె మేమియులేక యకాటునఁ బ్రచండమారుతము వచ్చి భూమిని కంపింపఁజేయుననియు, ఆయన కెప్పుడును తోఁచదయ్యెను. ఆబాలుఁ డెప్పుడును ముందురాఁబోవు సుఖముల నెన్నుచు జాగ్రత్ స్వప్నావస్థలయందును, మనోరాజ్యములందును విహరించుచుండెను!

కర్మదేవి తల్లిదండ్రులు తమకూఁతునకు యోగ్యవరుఁడు దొరకెనని యధికోత్సాహముతోఁ బెండ్లిపనులను జేయుచుండిరి. వివాహదినము సమీపించుచున్నందున కర్మదేవి కధికవ్యసనముగా నుండెను. తనమనోనిశ్చయము తల్లిదండ్రుల కెట్లులనైనఁ దెలుపవలయునని నిశ్చయించుకొని కర్మదేవి తన కట్టిసమయమునందు సాయముచేయు ప్రాణసఖు లెవ్వరు గలరాయని యోచించుచుండెను.

ఇట్టిసమయమున నొకనాటిరాత్రి పున్నమవెన్నెలగాయ నతిరమ్య మగుచల్లని గాలి వీచుచున్న మనోహర మగుసమయమునందు కర్మదేవి తనయంతఃపురములో గవాక్షము చెంత నేమో విశేషవ్యసనకర మగువిచారము చేయుచు నిలుచుండెను. ఆమె వెనుక నామెసఖియగు అమల వచ్చి నిలుచున్నసంగతియే యామెకుఁ దెలియకుండెను. ఇట్లు కొంతతడవు నిలుచుండి యాసఖి కర్మదేవికి నేదో యసహ్య మగుమనోవ్యథ కలదని తెలిసికొని ప్రాణమిత్రురా లగు అమల యచాటున "అక్కా! నీవింతవిచార మేలచేయుచున్నావు?" అని ప్రశ్నచేసెను. ఆమాటకు కర్మదేవి జవాబుచెప్పుటకు సిగ్గుపడి యెట్లులనైన తప్పించుకొనవలయునని వేరుప్రసంగమున నారంభించెను. కాని యమల కామాటలయం దంతమాత్రమును ధ్యానములేక యదికర్మదేవి ప్రతిదినమువలె ప్రసన్నముఖిగా నుండక యామెముఖ మధికవిచారముచేతఁ గళాహీనమై యున్న కారణ మేమోయని చింతించుచుండెను. ఇట్లుచింతించి యమల కర్మదేవికరములను తనకరములచేఁ బట్టుకొని "ప్రాణసఖీ! నీవింత ఖిన్నురాలవై యుండుటకు నిమిత్త

మేమి? త్వరలోనె నీవివాహమై నీయఖండభాగ్యమునకుఁ బ్రారంభము కాఁగలదు. గాన నీవిప్పు డధికసంతోషముతో నుండవలయును; గాని దుఃఖించుటకుఁ గారణ మేమి! ఏ కారణమైన నున్నయెడల దాచక నాకు విశదపఱుపుము." ఇట్లు తన ప్రియసఖి యడుగుటవలన కర్మదేవికి నధికదుఃఖము కలిగెను. వివాహానంతరము పితృగృహము విడవవలయును గదా యని కర్మదేవి చింతిల్లుచున్నదని అమలకుఁ దోఁచెను. గాని తదనంతర మామె యపారదుఃఖమును గని భీతిల్లినదాయెను. ఆమె కర్మదేవితో వినోదము చేయవలయునని యచటి కపుడు వచ్చినదయ్యెను తనసఖి మిక్కిలి దుఃఖములో నుండుట గని దీనముఖముతోఁ గర్మదేవి వైపుచూచుచు నిలుచుండెను. అంతఁ గొంతసేపునకుఁ గడుపులోనుండి పొంగిపొరలి వచ్చుదుఃఖమును అతిప్రయాసముతో నాపుకొని కర్మదేవి అమలతో నిట్లనియె. "సఖి! నాదుఃఖకారణము విన్నయెడల నీకును విశేషదుఃఖము కలుగును. నీవుతత్క్షణమున పోయి నాప్రియజననిజనకులతో నిట్లనుము. 'నే నిదివఱకే వీరపురుషుఁ డగుసాధును నాహృదయమునందు నిలిపితిని గనుక నిఁక నితరపురుషునిదర్శన మైన నొల్లను'" అని చెప్పి యామెదుఃఖముతోఁ దనముఖము మఱి యొకవైపునకుఁ ద్రిప్పుకొనెను. ఆమె దృఢప్రతిజ్ఞ విని అమల మిక్కిలి చింతనొంది అరణ్యకమలునికొఱకు నిశ్చయింపఁబడిన వివాహము మరలుట దుస్తరమని తలఁచి మెల్లగాఁ "గర్మదేవీ! అరణ్యకమలుఁడు సాధునకంటెఁ దక్కువవాఁడు కాఁడు. మఱియు మీవివాహమును గుఱించి యిదివఱకే వాగ్నిశ్చయము చేసియున్నారు. ఇట్లు సిద్ధమైనవివాహము పడఁగొట్టఁగూడదు. అరణ్యకమలుఁడు కులమునందును, శీలమునందును, సంపదయందును సాధుతో సమానుఁ డనవచ్చునుగాన నీవతని నే వరియింపుము." ఆమాటలువిని కర్మదేవి మిక్కిలిగంభీరముగా నిట్లనియె. "ఈహృదయము ధనైశ్వర్యములను, కులశీలములను, కోరదు ధైర్యశౌర్యాదిక్షాత్రగుణములను విని యెవని నొకపర్యాయము వరించెనో అతఁడే యీశరీరమున కధిపతి. ఈ మనశ్శరీరము లాతనికిఁ దప్పపరుల కీజన్మమున లభించుట సంభవింపదు." ఇట్లతిదృఢనిశ్చయముతో నుచ్చరించినవాక్యములు విని యమల యీసంగతి కర్మదేవి తల్లిదండ్రులకుఁ దెలిపి, యామెకుహిత మాచరించవలయునని యచటినుండి వెడలెను. కర్మదేవి జననీజనకు లమలవలన నామె యభిప్రాయ మెఱిఁగి, యేమియుఁ దోఁచక మిక్కిలివిచారపడసాగిరి. సర్వసిద్ధ మైనవివాహ మెట్లు ఆపవలయునో వారికిఁ దోఁచకుండెను. సిద్ధమైనవివాహమునకు విఘ్నము కావించుట యనఁగా నొకగొప్పసంకటమును తెచ్చుకొనుటయే. అరణ్యకమలుఁడు సామాన్యుఁడు కానందున నిట్టియవమానము అతనికిఁ గలిగినపక్షమున, నావంశీకు లందఱును మిగుల ఆగ్రహపడి దండెత్తివచ్చి మహానర్థము చేయసమర్థులు. ఇట్టి వివాహభంగమువలన తమకు నష్టముకలుగుటయేకాక తమ

ముద్దుల కూఁతునకును క్రొత్తయల్లునకును గొప్పసంకటము ప్రాప్తించునని వారు చింతింపసాగిరి. కాని వారికి కర్మదేవియందు నసామాన్యప్రీతి కలుగుటచే నెట్టి సంకటములనైన లక్ష్యముచేయక కన్యకోరినవరునకే యామె నిచ్చి వివాహముచేయ నిశ్చయించిరి. ఇట్లు నిశ్చయించి వారప్పుడు వీరపురుషుఁడగు సాధును పిలువనంపి యాయనతోఁ దమ కొమార్తె వృత్తాంతమంతయుఁ జెప్పి వివాహమాడవలెనని వేఁడుకొనిరి. సాధు, ఆదివఱకే కర్మదేవియందు బద్ధానురాగుఁడైనందున వివాహమునకు సమ్మతించెను. కొద్దిరోజులలోనే కర్మదేవికిని సాధునకును వివాహము చేయఁబడెను. ఆమె మాతాపితరులు తమ పుత్రికపోవ సుఖమునుఁగని ధన్యులైరి. కర్మదేవి వివాహవార్త స్వల్పకాలములోనే యరణ్యకమలునకుఁ దెలిసెను. ఇట్లు తనకు నిశ్చయింపఁబడిన కన్యను మఱియొకఁడు చేసికొని తన కవమానము కలిగించినందున అరణ్యకమలుఁడు క్రోధాంధుఁడాయెను. అతనిమనస్సున క్రోధవిషాదము లధికముకాఁగా నాతఁడు „నన్ను నవమానపఱచినసాధును దంపినఁగాని నేను క్షత్రియుఁడఁగాను" అని ప్రతిజ్ఞచేసి సాధుపై దండువిడలుటకై తనసేన సిద్ధముచేసెను. ఈసంగతి యంతలో దేశమంతటను వ్యాపింపఁ గర్మదేవి జననీజనకులు తాము ముందువచ్చునని కొనిన సంకట మిప్పుడే ప్రాప్తమైనదని భయపడుచుండిరి. అంతఁ గొన్నిరోజులకు సాధు, మామగారి సెలవుఁబొంది భార్యాసమేతుఁడై తన రాజ్యమునకు వెడలెను. అప్పు డాతనివెంట నాతని సంరక్షణార్థమై విశ్వాసపాత్రులగు నేడువందల వీరభటులుండిరి. ఇంకను కొంతసేనఁ గొనిపొమ్మని మామగారు వేఁడుకొన నాయన సమాధానమునకై సాధు ఇంకను ఏనూఱు సైన్యమును వెంటఁగొనెను. అప్పుడశ్రుపూర్ణనేత్రములతోఁ గర్మదేవి యందఱసెలవు పొంది యత్తవారింటికిఁ బోవ బయలుదేఱెను. ఇట్లు వారు కొంతదూరము పోయిన పిదప, క్రోధమధ్య నరణ్యకమలుఁడు తన సేనతో వారి నడ్డగించెను. వాఁడేసిన కెట్టి నమయమునే వేచి, పగసాధింప నెదురుచూచుచుండెను. అవమానమువలన వాఁడత్యంతకుపితుఁడై, „చంపుము లేక చత్తు'మని నిశ్చయము చేసికొనియున్నందున నచట నారెండు సేనలకును ఘోరసంగ్రామము నారంభమాయెను. ఆయుద్ధమునం దిరుగడలనుగల వీరు లనేకులు వీరస్వర్గమును స్వీకరించిరి. ఉభయసేనలును వెనుకదీయక ప్రాణముల కాశింపక పోరుచుండెను. అప్పుడు తనసైన్యమునకు జయము కలుగునో లేదో, సాధు తనచేతఁ జిక్కునో లేదో, యని చింతించి అరణ్యకమలుఁ డింక యుక్తి నాలోచించెను. అతఁ డప్పుడు సాధునకు „నీవు నిజమైన క్షత్రియుఁడవైన నాతో ద్వంద్వయుద్ధమునకు రమ్ము ఆట్టిసమయమున నన్నోడ్చి నీవు విజయముపొందిన మిగుల ఘనతగలుగును" అని వర్తమాన మంపెను.

SUPPLIMENT TO THIS ISSUE.

ప్రకటన.

ఇప్పుడు సంపుటములుగా ముద్రింపఁబడుచున్న రావుబహాదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి పుస్తకములు పదిసంపుటములును విక్రయమునకు సిద్ధముగానున్నవి. కాలికోగుడ్డతో నిండుగా బైండు చేయఁబడిన సంపుటములు ప్రత్యేకముగా నీక్రింది వెలలకు దొరకును.—

	దళమైనకాగితములవి.	పలుచనికాగితములవి.
	రు. అ. పై.	రు. అ. పై.
౧. సంపుటము.	౩-౦-౦.	౨-౮-౦
౨. ,,	౩-౦-౦.	౨-౮-౦.
౩. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౪. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౫. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౬. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౭. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౮. ,,	౩-౮-౦.	౩-౦-౦.
౯. ,,	౪-౦-౦.	౩-౮-౦.
౧౦. ,,	౩-౮-౦.	౩-౦-౦.

అంచెకూలికొనువారే పెట్టుకొనవలెను. దళసరికాగితములసంపుటముల పైని గిల్టుఅక్షరములు వేయఁబడియున్నవి. సంపుటములన్నియు మొత్తముగాఁ గొనువారికి దళసరికాగితముల సంపుటములు పదియు నిరువదియైదు ...రు 25-0-0) రూపాయలకును, పలుచనికాగితముల సంపుటములు పదియు ...రు 20-0-0) రూపాయలకును, ఇయ్యఁబడును. ఏయేసంపుటముల ...పుస్తకములు చేరియుండునో యీపట్టికవలనఁ దెలియవచ్చును.

మొదటి సంపుటము— VOL. I.

దళసరి. పలుచని.

రు. 3-0-0.] ప్రహసనములు. [రు. 2-8-0.

	రు.	అ.	పై.
(అంచెకూలితో)	రు.	అ.	పై.
౧. అపూర్వబ్రహ్మచర్య ప్రహసనము....	౦	౨	౬
౨. విచిత్రవివాహ ప్రహసనము	౦	౨	౬
౩. మహాబధిర ప్రహసనము.	౦	౨	౬
౪. పునర్మరణ ప్రహసనము.	౦	౨	౬
౫. బలాత్కారగానవినోద ప్రహసనము ...	౦	౨	౬
౬. కలహప్రియా ప్రహసనము.	౦	౨	౬
౭. మహామహోపాధ్యాయ ప్రహసనము.	౦	౨	౬
౮. యోగనిద్రా ప్రహసనము.	౦	౨	౬
౯. మహావంచక ప్రహసనము.	౦	౨	౬
౧౦. అసహాయశూర ప్రహసనము.	౦	౨	౬
౧౧. కలిపురుష శనైశ్చరవిలాసము.	౦	౨	౦
౧౨. వేశ్యాప్రియ ప్రహసనము.	౦	౩	౬
౧౩. కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్న నాటకము.) ...	౦	౨	౬
౧౪. వినోదతరంగిణి.	౦	౨	౦
౧౫. హాస్యసంజీవని, మొదటిభాగము.	౦	౪	౬
౧౬. హాస్యసంజీవని, రెండవభాగము.	౦	౪	౬
౧౭. హాస్యసంజీవని, మూడవభాగము.	౦	౪	౬

రెండవసంపుటము.— VOL. II.

రు. 3-0-0.] నాటకములు. [రు. 2-8-0.

	రు.	అ.	పై.
౧౮. బ్రాహ్మవివాహము.	౦	౩	౬
౧౯. వ్యవహారధర్మబోధిని.	౦	౩	౬
౨౦. తిర్యగ్విద్వన్మహాసభ, మూషకాసురవిజయము-(బొమ్మలతో నున్నది.)	౦	[illegible]	[illegible]
౨౧. మహారణ్యపురాధిపత్యము- (బొమ్మలతో నున్నది). ...	[illegible]	[illegible]	[illegible]
౨౨. ప్రహ్లాదనాటకము- (భక్తిప్రధానమైనవచనరూప నాటకము.)...	[illegible]	[illegible]	[illegible]
౨౩. సత్యహరిశ్చంద్ర నాటకము.	[illegible]	[illegible]	[illegible]

౨౪. దక్షిణగోగ్రహణ నాటకము. ౦ ౬ ౬

౨౫. వివేకదీపిక-(స్త్రీపునర్వివాహ నాటకము మొదటిమూడంకములు.) ౦ ౪ ౬

మూడవ సంపుటము.— VOL. III.

రు. 3-8-0] భాషాంతరీకృత నాటకములు. [రు. 3-0-0

౨౬. చమత్కార రత్నావళి నాటకము. ౦ ౪ ౬

౨౭. రాగమంజరి-(ఇంగ్లీషుననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము) ౦ ౮ ౬

౨౮. కల్యాణకల్పవల్లి-(96 పుటలుఁగల మిక్కిలి రమ్యమైన నాటకము) ౦ ౮ ౬

౨౯. అభిజ్ఞాన శాకుంతలము-(కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) ౦ ౧౩ ౦

౩౦. రత్నావళి-(శ్రీహర్ష దేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు) ౦ ౬ ౬

౩౧. మాళవికాగ్నిమిత్రము-(కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు) ౦ ౬ ౬

౩౨. ప్రబోధచంద్రోదయము-(కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు) ౦ ౮ ౬

౩౩. వెనీసు వర్తక చరిత్రము-(ద్విపద ప్రథమ ద్వితీయాంకములు) ... ౦ ౪ ౬

నాల్గవ సంపుటము. — VOL. IV.

రు. 3-8-0] వచనప్రబంధములు, పద్యకావ్యములు. [రు. 3-0-0

౩౪ సత్యరాజాపూర్వదేశయాత్రలు మొదటిభాగము. ౦ ౬ ౬

౩౫. సత్యరాజాపూర్వదేశయాత్రలు రెండవభాగము. ౦ ౬ ౬

౩౬. రాజశేఖరచరిత్రము. ౧ ౨ ౦

౩౭. శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచననైషధము (అచ్చతెలుఁగు) ... ౦ ౪ ౬

౩౮. రసికజనమనోరంజనము-(అచ్చతెలుఁగు శృంగారప్రబంధము) ... ౦ ౬ ౬

౩౯. శుద్ధాంధ్రభారతసంగ్రహము. ౦ ౬ ౬

౪౦. అభాగ్యోపాఖ్యానము-(పద్యరూపకముగనున్న హాస్యప్రబంధము) ౦ ౨ ౦

౪౧. పథికవిలాసము. ౦ ౪ ౬

౪౨. జాన్ గిల్పిన్ తేటగీతములు. ౦ ౧ ౬

౪౩. నీతిదీపిక-(బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యముల పుస్తకము) ౦ ౨ ౬

అయిదవ సంపుటము — VOL. V.

రు. 3-8-0] స్త్రీలకుపయోగించుకథలు. [రు. 3-0-0.

౪౪. సత్యవతీచరిత్ర-(స్త్రీలకావశ్యకమయినచరిత్ర) ౦ ౪ ౬

౪౫. చంద్రమతీచరిత్ర-(స్త్రీలకుపయుక్తమయిననీతిబోధక పుస్తకము.) ౦ ౪ ౬

౪౬. సత్యసంజీవని-(స్త్రీలకుపయోగించెడు నీతిబోధకమయినకథ) ౦ ౪ ౬

౪౭. చమత్కారరత్నావళి. ౦ ౨ ౬
౪౮. సతీమణీవిజయము. ౦ ౨ ౦
౪౯. సుమిత్రచరిత్రము. ౦ ౨ ౦
౫౦. రఘుదేవరాజీయము. ౦ ౩ ౦
౫౧. కురంగేశ్వరవర్తకచరిత్రము. ౦ ౨ ౬
౫౨. కళావతీపరిణయము. ౦ ౨ ౬
౫౩. గయ్యాళినిసాదుచేయుట. ౦ ౨ ౬
౫౪. చిత్రకేతుచరిత్రము.... ... ... ౦ ౨ ౦
౫౫. దానకేసరివిలాసము. ౦ ౨ ౬
౫౬. వైదర్భీవిలాసము. ౦ ౨ ౬
౫౭. భానుమతీకళ్యాణము. ౦ ౨ ౬
౫౮. సరసజన మనోభిరామము. ౦ ౨ ౬
౫౯. ధర్మకవచోపాఖ్యానము. ౦ ౨ ౬
౬౦. కుమారద్వయ విలాసము. ౦ ౨ ౬
౬౧. పద్మినీ ప్రభాకరము. ౦ ౨ ౬
౬౨. మాలతీమధుకరము. ౦ ౨ ౬

ఆఱవ సంపుటము.— VOL. VI.

రు. 3-8-0.] స్త్రీలకుపయోగించు పుస్తకములు. [రు. 3-0-0.

౬౩. శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రము. ౦ ౬ ౬
౬౪. పత్నీహితసూచని. ౦ ౬ ౬
౬౫. సతీహిత బోధిని. ౦ ౬ ౬
౬౬. స్త్రీనీతిదీపిక-(బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములు) ... ౦ ౨ ౬
౬౭. సత్యాద్రౌపదీ సంవాదము, మాతృపూజ, పితృపూజ. ... ౦ ౧ ౬
౬౮. నీతికథామంజరి-ప్రథమభాగము (పటములతో)... ... ౦ ౯ ౦
౬౯. నీతికథామంజరి-ద్వితీయభాగము (పటములతో) ... ౦ ౯ ౦
౭౦. దేహారోగ్యధర్మబోధిని-శరీరారోగ్య ధర్మములబోధించు పుస్తకము. ౦ ౪ ౬

ఏడవ సంపుటము.— VOL. VII.

రు. 3-8-0.] [రు. 3-0-0.

౭౧. జన్మాంతరము. ౦ ౨ ౬
౭౨. అతిబాల్య వివాహము. ౦ ౨ ౦

౭౩. విగ్రహారాధనము. ౦ ౨ ౦

౭౪. ఈశ్వరదత్తపుస్తకములు. ౦ ౨ ౦

౭౫. ఈశ్వరోపాసనము. ౦ ౨ ౬

౭౬. ప్రార్థన. ౦ ౧ ౬

౭౭. మానవధర్మము. ౦ ౨ ౦

౭౮. విద్యార్థికులధర్మములు. ౦ ౨ ౦

౭౯. మనుష్యజీవితముయొక్క పరమార్థము, దానినిపొందుమార్గము. ౦ ౨ ౬

౮౦. వైరాగ్యము. ౦ ౨ ౦

౮౧. విద్యాధురీణుల యర్హకృత్యములు. ౦ ౨ ౬

౮౨. వర్ణము. ౦ ౨ ౬

౮౩. హిందూమతములు.... ... ... ౦ ౧ ౬

౮౪. స్వయంకృషి. ౦ ౨ ౬

౮౫. సహాయకష్టకర్మలు. ౦ ౨ ౦

౮౬. వేశ్యాకాంతల యుపన్యాసము. ౦ ౨ ౦

౮౭. ఐకమత్యము. ౦ ౧ ౬

౮౮. దానములు. ౦ ౧ ౬

౮౯. స్త్రీపునర్వివాహచరిత్ర. ౦ ౨ ౦

౯౦. స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము. ౦ ౨ ౬

౯౧. స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము.... ... ౦ ౨ ౬

౯౨. స్త్రీపునర్వివాహవిషయక ద్వితీయవిజ్ఞాపనము. ... ౦ ౨ ౬

౯౩. స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము. ౦ ౩ ౬

౯౪. స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు. ౦ ౧ ౬

ఎనిమిదవ సంపుటము.—VOL. VIII.

రు. 3-8-0.] [రు. 3-0-0.

౯౫. దేశీయమహాసభయు దానియుద్దేశములును. ౦ ౪ ౬

౯౬. శంకరాచార్యులు. ౦ ౧ ౬

౯౭. బసవరాజు గవర్రాజుగారి జీవచరిత్రము. ౦ ౨ ౬

౯౮. జీసస్‌చరిత్రము. ... ...

౯౯. స్వదేశసంస్థాన చరిత్రాదులు. ౦ ౬ ౬

౧౦౦. విగ్రహతంత్ర విమర్శనము. ... ...

౧౦౧. ఉపన్యాసమంజరి.	౦	౬	౬
౧౦౨. వివేకవర్ధని, మొదటిభాగము.	౦	౬	౬
౧౦౩. వివేకవర్ధని, రెండవభాగము.	౦	౬	౬
౧౦౪. వివేకవర్ధని, మూడవభాగము	౦	౯	౦

తొమ్మిదవ సంపుటము.—VOL. IX.

రు. 4-0-0.] [రు. 3-8-0.

౧౦౫. సంగ్రహవ్యాకరణము.	౦	౫	౬
౧౦౬. కావ్యసంగ్రహము.	౦	౨	౦
౧౦౭. నీతిచంద్రిక విగ్రహము.	౦	౧౨	౬
౧౦౮. నీతిచంద్రిక సంధి.	౦	౬	౬
౧౦౯. ఆంధ్రతర్క సంగ్రహము.	౦	౧	౬
౧౧౦. శారీరశాస్త్రసంగ్రహము. పటములతో నున్నది. ...	౧	౨	౦
౧౧౧. జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. ,, ,, ...	౧	౨	౦
౧౧౨. జంతుస్వభావచరిత్రము. ,, ,, ...	౦	౧౧	౦

పదియవ సంపుటము.—VOL. X.

రు. 3-8-0.] [రు. 3-0-0.

౧౧౩. ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము-౧౫౦ పుటలు గలది.	౧	౨	౦
౧౧౪. ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము-౧౬౪ పుటలుగలది.	౧	౨	౦
౧౧౫. ఆంధ్రకవులచరిత్రము, తృతీయభాగము-౨౧౬ పుటలుగలది.	౧	౬	౦

పూర్వకవిప్రణీత గ్రంథములు.

౧. కవిరాజమనోరంజనము-(పురూరవశ్చరిత్ర).	౦	౯	౦
౨. మొల్లరామాయణము.	౦	౧౧	౦
౩. ప్రభావతీ ప్రద్యుమ్నము.	౦	౧౩	౦
౪. పాంచాలీ పరిణయము.	౦	౬	౬
౫. రామాభ్యుదయము.	౧	౬	౦
౬. యయాతిచరిత్రము.	౦	౬	౬
౭. విజ్ఞానేశ్వరము-(పద్యకావ్యము త్రికాండములు) ...	౦	౫	౬
౮. అథర్వణకారికలు.	౦	౨	౬
౯. ఉత్తరహరివంశము-(నాచనసోమనాథకవి ప్రణీతము). ...	౧	౬	౦

౧౦. చిత్రభారతము.	౧	౬	౦
౧౧. పంచతంత్రము (నారాయణకవికృతము).	౦	౧౩	౦
౧౨ రాజశేఖరచరిత్రము. (మాదయ్యగారిమల్లనకవిప్రణీతము) ...	౦	౭	౦
౧౩. ఆంధ్రభాషాభూషణము.	౦	౨	౬

పూర్వకవిప్రణీతము లయిన యీపదుమూడు పుస్తకములను మొత్తముగాఁగొను వారికంచెకూలిగాక రు. 7- 0- 0 లకియ్యఁబడును. పయి పదిసంపుటములతోను గలిపి కొనువారికి రు. 5 లకే యియ్యఁబడును.

పదిరూపాయలకంటె తక్కువకాని మొత్తమునకు పుస్తకములు కొన్నపక్షమున నూటికి పదిరూపాయలవంతున పుస్తకము లధికముగా నియ్యఁబడును. ఏపుస్తకమునైనను పదిప్రతులు లోకోపకారిగా కొన్నను, పదింటికొకొక్కపుస్తకముచొప్పున హెచ్చుగా నియ్యఁబడును. పుస్తకములన్నియు మొత్తముగా నొకపారి కొనినయెడల పోష్టుకర్చులతో ఇరువదిరూపాయలకే యియ్యఁబడును.

ఈక్రింది పుస్తకములు గిల్టక్షరములు వేసి కాలికోగుడ్డతో నిండుగాబయిండు చేయఁబడినవి యీదిగువ వెలలకు దొరకును.—(అంచెకూలితో.)

	రు.	అ.	పై.
నీతికథామంజరి. (రెండుభాగములనుగలిపి.)	౧	౪	౦
శారీరశాస్త్రసంగ్రహము.	౧	౪	౦
జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. ...	౧	౪	౦
జంతుస్వభావచరిత్రము.	౦	౧౪	౦
విక్టోరియా మహారాజ్ఞిచరిత్రము (20 పటములతో) పెద్దక్షరములది.	౦	౧౩	౦

గిల్టక్షరములులేక కాలికోగుడ్డతో బైండుచేయఁబడినవి.

చిత్రభారతము.	౧	౮	౦
మొల్లరామాయణము.	౦	౧౩	౦
సత్యవతీచరిత్రము.	౦	౯	౦
కవులచరిత్రము మూడుభాగములు కలిపినది.	౩	౮	౦
నాచనసోముని ఉత్తరహరివంశము	౧	౮	౦
కవులచరిత్రము మూడవభాగము	౧	౮	౦

Chintamani Press Series.

చింతామణీ ముద్రాశాల పుస్తకములు.

ఈనడు కీపట్టణమున ముద్రింపఁబడిన తెలుఁగుపుస్తకములలో ననేకములు తప్పులకుప్పలుగా పలుచని కాగితములమీఁద ముద్రింపఁబడియున్నందున, అముద్రితము లను ముద్రితములునైన మంచిపుస్తకముల నన్నిటిని సాధ్యమైనంతవఱకు శుద్ధప్రతులను గాఁ జేసి మంచికాగితములమీఁదఁ బంక్తులవరుసను ముద్రింపఁ దలఁచియున్నాము ఇప్పు డీక్రిందిపుస్తకములు వెలకు సిద్ధముగానున్నవి.

ACKNOWLEDGEMENT.

	రు.	అ.	పై.
మ-రా-శ్రీ. రివరెండు జాన్ కెయిన్ గారు, దుమ్మగూడెము.	౩	౦	౦
,, సెక్రెటెరి ఆంధ్రభాషాభివర్ధనీసమాజము, ఏలూరు.	౨	౮	౦
,, గుల్లపల్లి- సాంబమూర్తిగారు, పర్లాకిమిడి.	౨	౪	౦
,, డి- వెంకటరత్నముగారు, నరసాపురము.	౩	౦	౦
,, టి- రామమూర్తిగారు, మదరాసు.	౨	౪	౦
,, బి- శేషగిరిరావుగారు, మదరాసు.	౨	౦	౦
,, కె- కొప్పరప్పగారు, ఆదోని.	౩	౦	౦
,, వి- భీమమూర్తిగారు, ఇన్నిసుపేట.	౨	౪	౦
,, వి- వి. సూర్యనారాయణరావుగారు, చోడవరము.	౨	౪	౦
,, రాచిరాజు- పెదవెంకటసుబ్బారాయుఁడుగారు, అమలాపురము.	౨	౪	౦
,, చి-సోమన్నగారు, గుంటూరు.	౩	౦	౦
,, వెంకటనరసింహాచార్యులుగారు, గొల్లలపాలెము.	౩	౦	౦
,, సెక్రెటెరి రీడింగురూము, ఎలమంచిలి.	౩	౦	౦
,, దామెర వెంకట్రాయనింగారు, పాలతేరు.	౩	౦	౦
,, ఆర్- కౌస్తుభముగారు, కాకినాడ.	౩	౦	౦
,, మాకేటి- సన్యాసయ్యగారు, రాజమండ్రి.	౩	౦	౦
,, జి-గంగాధరసోమయాజులుగారు, బి.ఏ.,బి.ఎల్., రాజమండ్రి.	౩	౦	౦
,, ఏ- ముద్దుకృష్ణారెడ్డిగారు, మదరాసు.	౨	౪	౦
,, తోట- గోపయ్యనాయుడుగారు, పురుషోత్తపట్నము.	౩	౦	౦
,, పాలంకిపాటి- వెంకటరమణయ్యపంతులుగారు, బందరు.	౩	౦	౦
,, మిస్ట్రెస్ కె- అఖిలాండయ్యగారు, నీలగిరి.	౩	౦	౦
,, వి- రామదాసుగారు, బెజవాడ.	౨	౮	౦
,, కె- రాఘవయ్యగారు, రాజమండ్రి.	౨	౮	౦
,, పి- వెంకటరామయ్యగారు, బెజవాడ.	౩	౨	౦
,, కె- శ్రీనివాసరావుగారు, బళ్లారి.	౩	౨	౦
,, దిన్నెపాటి పెద్దబసిరెడ్డిగారు, అనంతపురము.	౩	౨	౦
,, టి- రాజారాంరావుగారు, బెజవాడ.	౩	౨	౦
,, యాగళ్ళ- జానకిరాంనాయుఁడుగారు, పాతపొక్కాలి.	౩	౦	౦

ప్రకటన.

చింతామణిముద్రాక్షరశాలయందు ఇంగ్లీషుభాషలోను తెలుఁగుభాషలోను గ్రంథములుగాని చిల్లరపనులుగాని చక్కఁగాను శీఘ్రముగాను చేయఁబడును. ముద్రాకృతియు మితమైనదిగా నుండును. ముద్రాయంత్రము మిక్కిలి శ్రేష్ఠమయినది; అక్షరములు క్రొత్తవియు సుందరమైనవియు. పుస్తకములు మొదలైనవానిని చక్కఁగా ముద్రింపించుకొనఁ దలఁచినవారు అచ్చుకూలి మొదలయిన విషయములను తెలిసికొనుటకయి చింతామణిముద్రాక్షరశాల మేనేజరుగారికి పరకువాకయు, 4 నెంబరు ఆదియప్పమొదలి వీధి, చెన్నపట్టణము కను వ్రాసికొనవలయును.

తెనుఁగు జనానాపత్రిక, బెజవాడ.

తెనుఁగుదేశపు స్త్రీలును, బాలికలును జదువుకొనుటకయి ప్రచురింపఁబడు మాసపత్రిక. 3౨ పుటలుండును. ప్రతిమలును, కథలు మొదలగునవియునుండును. సంవత్సరముచందా ౨ రూపాయలుమాత్రమే. బెజవాడలోనుండు పయి పత్రికాధిపతిగారికి వ్రాసికొనవలయును.

ఈక్రిందిపుస్తకములు గిల్టక్షరములు వేసి కాలికోగుడ్డతో దిండుగా బైండు చేయఁబడినవి యీదిగువవెలలకు దొరకును.

	(అంచెకూలితో) రు.	అ.	పై.
నీతికథామంజరి. (రెండుభాగములును గలిసి)	౧	౪	౦
శారీరశాస్త్రసంగ్రహము.	౧	౪	౦
జ్యోతిశ్శాస్త్రసంగ్రహము	౧	౪	౦
జంతుస్వభావ చరిత్రము.	౦	౧౪	౦
శ్రీవిక్టోరియా మహారాజ్ఞీచరిత్రము (20 పటములతో) పెద్దక్షరములది.	౦	౧౩	౦

గిల్టక్షరములులేక కాలికోగుడ్డతో బైండు చేయఁబడినవి.

చిత్రభారతము.	౧	౮	౦
మొల్ల రామాయణము.	౦	౧౩	౦
సత్యవతీ చరిత్రము.	౦	౬	౦
కవులచరిత్రము మూడుభాగములు కలిసినది.	౩	౮	౦
నాచనసోముని ఉత్తరహరివంశము.	౧	౮	౦
కవులచరిత్రము మూడవభాగము.	౧	౮	౦